తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 04-5-2024 | పేజీల్-12

# ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

## జూలై చివరివారానికి వాయిదావేసిన సుప్రీం

న్యూఢిల్లీ,మే3: సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను జూలై చివరి వారంలో నిర్వహిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఓటుకి నోటు కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలన్న పిటిషన్‌పై కౌంటర్‌ను సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం ఫైల్ చేయలేదు. గత విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం, ప్రతివాదులకు కౌంటర్ దాఖలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేయకపోవడంతో కేసు విచారణ వాయిదా పడింది. ఓటుకి నోటు కేసు విచారణ మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ వేశారు. న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసు విచారణ తెలంగాణలో కాకుండా మధ్యప్రదేశ్‌లో జరిగేలా బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆర్ఎస్ నేతలు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహ్మద్ అలీ, కల్వకుంట్ల సంజయ్‌లు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. గత విచారణ సందర్భంగా ప్రతివాదులుగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆ సమయంలో ఆదేశించింది. కాగా, విచారణ సందర్భంగా దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉండగా మధ్యప్రదేశ్ కు మాత్రమే ఎందుకు మార్చాలని పిటిషనర్ల తరుపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది.



# కేసీఆర్ కాంగ్రెస్‌లో చేరడం ఖాయం

## కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకం

## సిఎం రేవంత్ దిగజారి మాట్లాడుతున్నారు

## బీజేపీ ఎంపి లక్ష్మణ్ విమర్శలు



హైదరాబాద్,మే3( ): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమంటూ బాంబ్ పేల్చారు. హైదరాబాద్‌ను యూటీ చేయాలని కేటీఆర్ కలలు కంటున్నారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని అన్నారు. వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని అంబేద్కర్ చెప్తే.. ముస్లిం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారన్నారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానించిందని విమర్శించారు. కులాల పేరు మీద రిజర్వేషన్లు వద్దనేది రాజీవ్ గాంధీ వాదనన్నారు. మిగతా 2లో..

# వామన్ రావు దంపతుల హత్యపై ఉన్నతస్థాయి విచారణ

## సుప్రీంలో పిటిషన్‌వేసిన లాయర్ దంపతుల కొడుకు

న్యూఢిల్లీ,మే3: తెలంగాణలోసంచలనం సృష్టించిన న్యాయవాదులు గట్టు వామన్ రావు దంపతుల హత్య వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. గట్టు వామనరావు దంపతుల హత్యపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని సుప్రీంకోర్టులో వామనరావు కొడుకు గట్టు కిషన్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంపై తాజాగా సీఐడీతో లేదా సీబీఐతో అయినా తిరిగి విచారణ జరిపించేందుకు తమకు అభ్యంతరం లేదని కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తరపు మిగతా 2లో..

# షుగర్ ఫ్యాక్టరీ భూముల్లో రియల్ దందా

## సిఎం రేవంత్‌పై మండిపడ్డ ధర్మపురి అర్వింద్

నిజామాబాద్,మే3: రాష్ట్రంలో మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరుస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెరకు రైతులను మోసం చేస్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గన్నారంలో నిర్వహించిన మిగతా 2లో..



# డబులార్ ట్యాక్స్ వ్యాఖ్యలు దారుణం..

## లేనిపోని ఆరోపణలు చేయడం ప్రధానికి తగదు

## మోడీ ఆరోపణలపై మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య

నల్లగొండ,మే3: కాంగ్రెస్ సర్కార్ డబుల్ ట్యాక్స్ అంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై మంత్రికోమటిరెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై అనవసర అభాండాలు వేయడం తగదన్నారు. తమ పారదర్శకంగా పాలన చేస్తుంటే విమర్శలు చేయడం ప్రధాని లాంటి వారికి తగదన్నారు. ప్రధానమంత్రి అండ్ 5 ఎడిటర్స్ టీవీ9 ప్రోగ్రాంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోదీ సంచలన ఆరోపణలు చేశారు. అవినీతి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ వస్తాయన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తనను బడే భాయ్ అంటున్నారన్న మోదీ.. మిగతా 2లో..



# రోహిత్ వేముల ఆత్మహత్య కేసు..

## విచారణను ముగించిన హైకోర్టు

హైదరాబాద్,మే3: సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య కేసు విచారణను తెలంగాణ హైకోర్టు ముగించింది. దీనిపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా శుక్రవారం యూనివర్శిటీ వద్ద వారు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. దీంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు వెంటనే అప్రత్తమై.. యూనివర్శిటీ వద్దకు చేరుకున్నారు. అలాగే అదనపు బలగాలను సైతం అక్కడ మోహరించారు. హెచ్‌సీయూ మాజీ వీసీ పి.అప్పారావు పిటిషన్‌పై మిగతా 2లో..

# విభజన హామీలు తుంగలో తొక్కారు



మేయిన్ పేజీ తరువాయి..

అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం ప్రసంగించారు. మోదీ వాట్సప్ యూనివర్సిటీని నడుపుతున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. అబద్దాల పోటి పెడితే బీజేపీ నేతలతో ఎవ్వరూ పోటీ పడలేరని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు అబద్దాలు చెప్పడంలో పీహెడీ చేశారని ఆరోపించారు. తెలంగాణకు ఏం చేయని బీజేపీ లక్షల కోట్ల నిధులు గుజరాత్ కు తీసుకెళ్లారని ఆరోపించారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని అందుకే 8 రాష్ట్రాల ప్రభుత్వాలను పడగొట్టారని తెలిపారు. 2021లో ఎందుకు జనాభా లెక్కలు చేయలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్లు రద్దు చేసే అధికారం మీకు ఎవరిచ్చారని నిలదీశారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు ఉండవని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక .. ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా భారాస నిలబెట్టిందని ఆక్షేపించారు. భాజపా నేతలు నోరు తెరిస్తే అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ అబద్దాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోదీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలో సోనియాగాంధీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని కాలగర్భంలో కలిపేశారన్నారు. కాజీపేటకు ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించుకుపోయారని ఆరోపించారు. నాలుగువేల మెగావాట్ల సామర్థ్యంలో ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి సంస్థను నిర్మించాల్సింది. పదేళ్లలో 1600 మెగావాట్లతో నిర్మించారు. రంగారెడ్డి జిల్లాకు ఐటీఐఆర్ కారిడార్‌ను సోనియాగాంధీ ఇస్తే దానిని రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి చూపించారు. గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. గుజరాత్‌కు మాత్రం బుల్లెట్ రైలు, సబర్మతి రివర్ ఫ్రంట్ తీసుకెళ్లారు. రూ.లక్ష కోట్ల నిధులు తరలించుకు పోయారు. గుజరాత్‌లో ఉన్నవారేనా? తెలంగాణలోఉన్న వాళ్లు మనుషులు కాదా? ఈ రాష్ట్రంపై భాజపా నేతలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. కులగణన చేపట్టి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోంది. 400 సీట్లు గెలిస్తే లోక్‌సభలో మూడో వంతు మెజార్టీతో రిజర్వేషన్లు రద్దు చేస్తారు. రిజర్వేషన్ల రద్దుకు దేశంలోని 50శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. భాజపాకు ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెంచేందుకు దోహదపడుతుంది‘ అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ పైనా విమర్శలు గుప్పించారు. తెలంగాణ సంపదను దోచుకున్నారని అన్నారు. ఆయన, ఈయన కలిసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. పాలకుర్తి లిఫ్ట్, రామగుండంలో 800 యూనిట్ల పవర్ జనరేషన్, నేతకాని కార్మికులకు కార్పొరేషన్, మంచిర్యాలలో మల్టీస్పెషలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వంశీని రెండు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించండని కోరారు. కార్మికుల కోసం కాకా ఎంతో చేశారని అన్నారు. స్పీకర్ పదవికే శ్రీపాదరావు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. విలువలతో కూడుకున్న రాజకీయం చేశారని తెలిపారు. కొప్పుల ఈశ్వర్ కు ఓటు అడిగే నైతక హక్కు లేదని ఆరోపించారు.

డబులార్ ట్యాక్స్ వ్యాఖ్యలు

# దారుణం..

మొదటిపేజీ తరువాయి..

పెద్దల నుంచి మంచి విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ సర్కారు తెలంగాణలో డబులార్ ట్యాక్స్ వసూలు



చేస్తోందని ఆరోపించారు. ప్రధాన మంత్రి మోదీ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. రాష్ట్రంలో డబులార్ ట్యాక్స్ లేదని.. ఈ విషయంలో మోదీ మాటల్లో నిజం లేదన్నారు. కాంగ్రెస్ సర్కారు తెలంగాణ రాష్ట్రంలో నిజాయితీ పాలన అందిస్తోందన్నారు. దేశంలో అదానీ, అంబానీ కోసం డబుల్ ఏ ట్యాక్స్ నడుస్తోందని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలుచుకోబోతోందని.. అందుకే మోదీ ఈ రకంగా మాట్లాడారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండో స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు తావు ఉండదని అన్నారు.

## వామన్ రావు దంపతుల హత్యపై ఉన్నతస్థాయి విచారణ

మొదటిపేజీ తరువాయి..

న్యాయవాది తెలిపారు. ఈ కేసులో నిందితులను కూడా ప్రతివాదులుగా చేర్చి వారికి కూడా నోటీసులు ఇవ్వాలని పిటీషనర్‌కు సుప్రీం కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం నిందితులంతా బెయిల్‌పై ఉన్నారని కోర్టుకు పిటీషనర్ తరపు న్యాయవాది తెలిపారు. వారి వాదనలు కూడా విన్న తర్వాతనే తదుపరి నిర్ణయం తీసుకుంటామని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్‌వీఎన్ బట్టిల ధర్మాసనం స్పష్టం చేసింది. సీఐడీతో మరోసారి విచారణ జరిపించ డానికి అభ్యంతరం లేదన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనలను సుప్రీం ధర్మాసనం రికార్డు చేసింది. సీఐడీ లేదా సీబీఐతో విచారణ జరిపించే విషయంపై సమాధానం చెప్పాలని నిందితులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలలో మరికొన్ని డాక్యుమెంట్లు సీడీలు అందించేందుకు పిటీషనర్‌కు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కాగా.. 2021 ఫిబ్రవరి 17న పెద్దపల్లి జిల్లారామగిరి మండలం కలవచర్లలో కారులో వెళు_న్న లాయర్ వామనరావు, ఆయన సతీమణి నాగమణి నడిరోడ్డుపై కిరాతంగా హత్య చేసిన విషయం తెలిసిందే. కారులో వెళ్తున్న దంపతులను నడిరోడ్డుపై అడ్డగించి.. కారులోంచి న్యాయవాదిని బయటకు లాగి కత్తులు, గొడ్డళ్లతో విచక్షణారహితంగా నరికి చంపారు. కారులో ఉన్న ఆయన భార్యపైనా కత్తులతో దాడి చేసి ప్రాణాలు తీశారు. మంథని మండలం గుంజపడుగుకు చెందిన గట్టు వామనరావు, ఆయన భార్య నాగమణి హైకోర్టులో న్యాయవాదులుగా వ్యవహరించారు.

## రోహిత్ వేముల ఆత్మహత్య కేసు..

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు విచారణను ముగించింది. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నారు. 2016లో ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ హెచ్‌సీయూ మాజీ వీసీ అప్పారావు.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే రోహిత్ వేముల ఆత్మహత్యతో నాటి వీసీ అప్పారావుకు సంబంధం లేదని గచ్చిబౌలి పోలీసులు స్పష్టం చేశారు. అలాగే రోహిత్ ఆత్మహత్యతో బీజేపీ నేతలు.. బండారు దత్తాత్రేయ, రాంచందర్‌రావు, స్మృతి ఇరానీకి సైతం సంబంధం లేదని పోలీసులు పేర్కొన్నారు. అయితే కులానికి సంబంధించిన సర్టిఫికెట్ విషయంలోనే రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తమ దర్యాప్తులో తేలిందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి పోలీసుల తుది నివేదిక ఆధారంగా తెలంగాణ హైకోర్టు వేముల ఆత్మహత్య కేసు విచారణను ముగించింది.

## కేసీఆర్ కాంగ్రెస్‌లో చేరడం ఖాయం




మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి ది కాంగ్రెస్ బ్లడ్ కాదని.. రేవంత్ కాంగ్రెస్ నేతలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముస్లింలకు రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేస్తే.. సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు. కేసీఆర్ గతంలో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పారని గుర్తుచేశారు. కేసీఆర్‌కు ఎలాంటి గతి పట్టిందో అదే గతి రేవంత్ రెడ్డికి పడుతుందని వ్యాఖ్యలు చేశారు. మోదీ మూడోసారి ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గాడిద గుడ్డు కాదు... పాము గుడ్డు గుర్తు కాంగ్రెస్‌కు ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేయించాలంటూ సెటైర్ విసిరారు. ప్రధాని మోదీ గురించి మాట్లాడేందుకు కేటీఆర్‌కు సిగ్గు ఉండాలన్నారు. ఎన్నికల్లో గెలవమన్న భయంతోనే సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ పోటీ చేయడం లేదని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు.లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అబద్దాలతో అడ్డదారులు తొక్కుతోందని లక్ష్మణ్ విమర్శించారు. లాగైనా గెలవాలని.. హస్తం నేతలు వర్గాల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి దిగజారుడు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్లపై కావాలనే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. అంబేడ్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందన్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్‌కు గౌరవం పెంచిందన్నారు. దళితులు, ఆదివాసీలకు అధికారం అందించిన ఘనత తమ పార్టీకే దక్కిందని చెప్పారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ యూటీ కావాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరుకుంటున్నారని లక్ష్మణ్ విమర్శించారు.

## షుగర్ ఫ్యాక్టరీ భూముల్లో రియల్ దందా

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల ప్రచారంలో ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు రూ.42వేల కోట్లు బ్యాంకులకు చెల్లించేందుకు జరుగుతున్న యత్నాలను ఆయన బయటపెట్టారు. రూ.600 కోట్ల అప్పు ఉంటే రూ.42 వేల కోట్లు ఎలా కడతారని ప్రశ్నించారు. ఇది పూర్తిగా ఎన్నికల స్టంట్ అని విమర్శించారు. షుగర్ ఫ్యాక్టరీ భూముల్లో రియల్ ఎస్టేట్ దందా చేసేందుకే రేవంత్ రెడ్డి హడావుడిగా బకాయిల విడుదలకు బ్యాంకర్లతో చర్చిస్తున్నారని ధర్మపురి అర్వింద్ విమర్శించారు. రేవంత్ రెడ్డి రియల్‌ఎస్టేట్ ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం రైతులకు రుణమాఫీ జరగదని వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్‌కు ప్రజలు, ఓటర్లు గుర్తుకొస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు.. ఆరు గుడ్లలాంటివి అని.. అవి ఎప్పుడు పొదుగుతాయో తెలియవని విమర్శించారు. రైతులకు భరోసా కల్పిస్తామని చెప్పి.. రైతుబంధును బంద్ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.



## ఓటీటీలోకి వచ్చేసిన 'సైతాన్'

అజయ్ దేవగణ్, ఆర్ మాధవన్, జ్యోతిక లీడ్ రోల్స్ లో నటించిన హారర్ మూవీ సైతాన్ ఇవాల్టి నుంచి ఓటీటీలోకి వచ్చేస్తోంది. నెట్



ఫ్లిక్స్ ఈ సినిమాను శుక్రవారం అర్ధరాత్రి నుంచి స్ట్రీమింగ్ చేస్తోంది. హారర్ సినిమాను ఇలా నిన్నటి నుంచి స్ట్రీమింగ్ చేయడం హారర్ మూవీస్ ఇష్టపడేవారికి ఇంట్రెస్టింగ్ న్యూస్ అనుకోవచ్చు. మార్చి 8న థియేటర్స్ లోకి వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ కొట్టింది. సైతాన్ ఈ ఏడాది విజయాలను అందుకున్న బాలీవుడ్ మూవీస్ లిస్టులో చేరింది. వికాస్ బాల్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఫ్యామిలీతో కలిసి హాలీడేస్ ఎంజాయ్ చేసేందుకు ఊరి బయట ఉన్న గెస్ట్ హౌస్ కు వెళ్లిన ఓ కుటుంబానికి దారిలో పరిచయం అయిన ఓ వ్యక్తి వల్ల ఎలాంటి అనుకోని ఘటనలు ఎదురయ్యాయి అనేది ఈ సినిమా కథాంశం. ఈ మూవీలో మాధవన్ దెయ్యం పాత్రలో నటించాడు.

## "గం..గం..గణేశా" నుంచి లవ్ సాంగ్ వచ్చేస్తోంది

ఒక్క పాట చాలు ఆ సినిమా ఫ్లేవర్ నే మార్చేస్తుంది. సీరియస్ నెస్



ఉన్న కథను ప్లెజెంట్ గా చేసేస్తుంది. ఇప్పటిదాకా గన్ లతో కనిపించిన "గం..గం..గణేశా" పోస్టర్స్ ఒక్కసారిగా లవ్ రొమాంటిక్ మూడ్ లోకి మారిపోయాయి. అందుకు కారణం ఈ సినిమా నుంచి రిలీజ్ చేస్తున్న సెకండ్ సింగిల్ 'పిచ్చిగా నచ్చాశావే'. ఈ లిరికల్ సాంగ్ ను నేటి మధ్యాహ్నం 12.06 నిమిషాలకు రిలీజ్ చేయ-ంబోతున్నారు. ఇవాళ ఈ పాట రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. ఆనంద్ దేవరకొండ, ప్రగతి శ్రీవాస్తవ పై చిత్రీకరించిన 'పిచ్చిగా నచ్చాశావే' పాట బ్యూటిఫుల్ లవ్ సాంగ్ గా ఉ ండనుంది. ఆనంద్ దేవరకొండ "బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత చేస్తున్న సినిమాగా "గం..గం..గణేశా" ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 31న "గం..గం..గణేశా" సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.



## 'కన్నప్ప' షూటింగ్ ఫినిష్ చేసిన అక్షయ్

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ అతిథిగా నటిస్తున్న తెలుగు సినిమా కన్నప్ప. మంచు విష్ణు హీరోగా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.

ఇటీవలే కన్నప్ప సెట్స్ లో అడుగుపెట్టిన అక్షయ్ కుమార్ ఇవాల్టితో తన పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నారు. ఇంత త్వరగా ముగించారు అంటే అక్షయ్ కుమార్ ది కన్నప్పలో చాలా చిన్న రోల్ అనుకోవచ్చు. షూటింగ్ ఫినిష్ చేసిన సందర్భంగా మంచు విష్ణుతో అక్షయ్ కుమార్ తీసుకున్న ఫొటోను మూవీ టీమ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. భక్త కన్నప్ప కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కు తీసుకొస్తామని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో నందీశ్వరుడిగా ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్, మరో కీలక పాత్రలో మోహన్ లాల్ కనిపించనుండటం విశేషం.

## అల్లరి నరేష్ కు మళ్లీ నిరాశేనా ?

నాంది సినిమా సక్సెస్ తర్వాత ఉగ్రం, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం వంటి సీరియస్ మూవీస్ చేస్తూ వచ్చాడు నరేష్. అవి నాంది సక్సెస్ ను కంటిన్యూ చేయలేకపోయాయి. తన ఓల్డ్ రూట్ కు వచ్చి నటించిన కామెడీ ఎంటర్ టైనర్ ఆ ఒక్కటీ అడక్కు కూడా మిక్స్ టాక్ తెచ్చుకుంటోంది. శు క్రవారం రిలీజైన ఈ సినిమాకు అంతటా నెగిటివ్ టాక్ వస్తోంది. ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ పై రాజీవ్ చిలక నిర్మించగా..కొత్త దర్శకుడు మల్లి అంకం రూపొందించారు. ఫరియా అబ్దులా హీరోయిన్ గా నటించింది. మాట్రిమోని సైట్స్ చేసే మోసాల నేపథ్యంలో ఓ పెళ్లి కాని కుర్రాడు ఎలాంటి ఇబ్బందులు పడ్డాడు. మాట్రిమోని సైట్స్ చేస్తున్న మోసాలు ఎలాంటివి అనే అంశాలతో ఈ సినిమాను ఎంటర్ టైనర్ గా తెరకెక్కించారు. అయితే అటు సీరియస్ నెస్ లేక, ఇటు కావాల్సినంత వినోదం లేక సినిమా ప్రేక్షకులకు నచ్చలేదనే టాక్ వినిపిస్తోంది. ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ మరీ వీక్ గా ఉండటం కూడా సినిమాకు మైనస్ అయ్యింది. సాధారణంగా ముగింపు బాగున్న సినిమాలే సక్సెస్ చూస్తుంటాయి. క్యారెక్టర్స్ కు సరైన జస్టిఫికేషన్ ఇవ్వలేదనే విమర్శలూ వస్తున్నాయి. సినిమా సూపర్ హిట్ అంటే తప్ప థియేటర్స్ కు ప్రేక్షకులు కదలని ఈ కాలంలో యావరేజ్ టాక్ తో ఆ ఒక్కటీ అడక్కు థియేటర్స్ లో ఎలా నెట్టుకొస్తుందో చూడాలి.






## "పుష్ప 2" గ్లోబల్ ర్యాంపేజ్

లిరికల్ సాంగ్ రిలీజైన 24 గంటల్లో 40 మిలియన్స్ కు పైగా రియల్ టైమ్ వ్యూస్. 1.27 మిలియన్ లైక్స్..15 దేశాల్లో ట్రెండింగ్ ..ఇదీ పుష్ప 2 ఫస్ట్ లిరికల్ సాంగ్ క్రియేట్ చేస్తున్న గ్లోబల్ ర్యాంపేజ్. 24 గంటల్లో ఇంత రెస్పాన్స్ రావడం ఇండియన్ సాంగ్ కు ఫస్ట్ టైమ్ అంటూ మూవీ టీమ్ చెబుతోంది. ఆరు భాషల్లో పుష్ప పుష్ప పుష్ప రాజ్ అనే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటకు చంద్రబోస్ అందించిన లిరిక్స్ కూడా పాపులర్ అవుతున్నాయి. దేవి మరోసారి క్యాచీ బీట్ ఇచ్చాడు. పుష్ప 2 ఆడియో ఛాట్ బస్టర్ హిస్టరీకి ఈ ఫస్ట్ సాంగ్ తోనే గట్టి అడుగుపడిందని అనుకోవచ్చు. పుష్ప 2 లిరికల్ సాంగ్ లో వచ్చిన వీడియో ఫుటేజ్ కూడా పాటకు హైలైట్ గా మారింది. సుకుమార్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న పుష్ప 2 మూవీ ఈ ఆగస్టు 15న థియేటర్స్ లోకి రానుంది.

## 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతున్న 'హ్యాపీ ఎండింగ్'

యంగ్ హీరో యష్ పూరి నటించిన హ్యాపీ ఎండింగ్ సినిమా ఈరోజు డిజిటల్ ప్రీమియర్ కు వచ్చేసింది. ఆహా ఓటీటీలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న థియేటర్స్ లోకి వచ్చింది. ఈ మూవీకి థియేటర్స్ లో అంతగా రెస్పాన్స్ రాలేదు. ఇప్పుడు ఓటీటీలో పాజిటివ్ రిజల్ట్ ఉంటుందని మూవీ టీమ్ ఆశిస్తోంది. ఈ చిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలుగా వ్యవహరించారు. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు. ఓ సాధువు ఇచ్చిన శాపం వల్ల ఇబ్బంది పడే యువకుడి కథ ఇది. అతనికి నచ్చిన అమ్మాయితో రొమాంటిక్ గా ఉన్నప్పుడు ఈ శాపం ప్రభావం చూపిస్తుంటుంది. ఆ శాపం ఏంటి, దాని నుంచి తన ప్రేయసిని హీరో ఎలా కాపాడుకున్నాడు అనే కథను ఈ సినిమాలో చూపించారు.



## 'కుబేర' నుంచి నాగార్జున లుక్ రిలీజ్

దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న కుబేర సినిమాలో నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆయన పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. నాగార్జున క్యారెక్టర్ సంబంధించిన లుక్ ను



ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఛానెల్ లైవ్ లో రివీల్ చేశారు. ఎస్ఆర్ హెచ్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు ఈ లుక్ రివీల్ చేశారు. ఈ లుక్ లో నాగార్జున ఓ పెద్ద కంటెయినర్ నిండా డబ్బు స్వాధీనం చేసుకుని వర్షంలో గొడుగుతో నిలబడి ఉన్నారు. ఆయన పోలీస్ అధికారి కాబట్టి అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకున్నారని అనుకోవచ్చు. ధనుష్ హీరోగా నటిస్తున్న కుబేర సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్ పీ, అమిగోస్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రశ్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. ఈ ఏడాది చివరలో కుబేర రిలీజ్ కు రానుంది.

## మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

### ఏ.ఐ.టి.యు.సి జిల్లా నాయకులు ఆనంద్ చిరంజీవి

**నారాయణ్ ఖేడ్ మే 03(ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి, వారికి పర్మినెంట్ చేయాలి జీవ ప్రకారం ప్రతి కార్మికుడికి అమలు చేయాలి ఏ.ఐ.టి.యు.సి జిల్లా నాయకులు ఆనంద్ చిరంజీవి శుక్రవారం నాడు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు కార్మికులు రోజువారిగా పట్టణంలో ఉండే ప్రజలు



ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఇబ్బంది పడొద్దు అని రోడ్లు మురికి కాలువలు శుభ్రం చేస్తున్న ప్రభుత్వం వారికి కనీస వేతనాలు అమలు చేసే పరిస్థితి లేదు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్మనెంట్ చేయాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈఎస్ఐపిఎఫ్ లేని కార్మికులందరూ కూడా ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు కనీస వేతనాలు జీవో ఉన్న వాటిని అమలు చేయడం లేదన్నారు వెంటనే అమలు చేయాలని ఏజీ అయిపోయిన వారికి వారి కుటుంబంలోనే పోస్టింగ్ ఇవ్వాలన్నారు వారికి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు ఈఎస్ఐపిఎఫ్ ఇతర కాస్మోటిక్ ప్రతినెల ఇవ్వాలని మున్సిపల్ లో పనిచేసే కార్మికులందరినీ జీవో అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్ ప్రేమ్ కుమార్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యం కోసం ప్రభుత్వ నిధుల పెంపు

### ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం పెరుగుదల - తదనుగుణంగా సొంత వ్యయం తగ్గుదల

### 'నీతి ఆయోగ్' (ఆరోగ్య విభాగం) సభ్యులు డాక్టర్ వినోద్ కె పాల్

దేశంలో ప్రతి ఒక్కరికీ అందుబాటు వ్యయంలో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌలభ్య కల్పనను జాతీయ ఆరోగ్య విధానం-2017 (ఎన్‌హెచ్‌పి) నిర్దేశించింది. ఈ లక్ష్య సాధనలో భాగంగా ఆరోగ్య మౌలిక సదుపాయాల సృష్టి, సేవల మెరుగుదల, ఆరోగ్య భరోసా దిశగా అభిలషణీయ స్థాయిలో ప్రభుత్వ వ్యయం అవసరం. తదనుగుణంగా 2020-21, 2021-22 సంబంధిత తాత్కాలిక అంచనాలు సహా జాతీయ ఆరోగ్య ఖాతాల (ఎన్‌హెచ్‌ఎ) సమకాలీన సమాచారం ప్రకారం ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం (జిహెచ్‌ఇ) పెంపులో ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది.

ఈ మేరకు దేశీయ స్థూలోత్పత్తి (జిడిపి)లో ప్రభుత్వ ఆరోగ్య వ్యయం నిష్పత్తి 2014-15తో పోలిస్తే 2021-22 మధ్య ఎన్నడూలేని స్థాయిలో 63 శాతానికి పెరిగిందని 'ఎన్‌హెచ్‌ఎ' అంచనాలు చూపుతున్నాయి. కాగా, 2014-15లో ఇది 1.13 శాతం నుంచి 2019-20 నాటికి 1.35 శాతానికి పెరిగింది. అటుపైన వరుసగా 2020-21లో 1.60 శాతానికి , 2021-22లో 1.84 శాతానికి పెరిగింది. అదే తలసరి పరంగా చూస్తే... 2014-15లో ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం ₹1,108 కాగా, 2019-20లో ₹2,014కు పెరిగింది. అటుపైన 2020-21లో ₹2,322కు, 2021-22లో ₹3,156కు చేరుకోవడమే కాకుండా ఈ ధోరణి మరింత కొనసాగి, తాత్కాలిక అంచనాల ప్రకారం 2014-15 స్థాయితో పోలిస్తే దాదాపు మూడు రెట్లు అధికంగా నమోదైంది. ఆరోగ్య బీమా కల్పనలో ప్రభుత్వ ఆర్థిక వ్యయం 2013-14లో ₹4,757 కోట్లు కాగా, 2021-22లో అది ₹20,771 కోట్లకు చేరి, పెరుగుదల 4.4 రెట్లుగా నమోదవడం ఈ సందర్భంగా గమనించాల్సిన మరో ముఖ్యాంశం. ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జనారోగ్య యోజన (ఎబి-పిఎంజెఎవై) రాష్ట్ర ఆరోగ్య హామీ/బీమా పథకాలలో ప్రభుత్వ పెట్టుబడుల పెరుగుదలకు ఇది నిదర్శనం. అంతేకాకుండా ఆరోగ్యంపై సామాజిక భద్రత వ్యయంలో (ప్రభుత్వ-నిధులతో ఆరోగ్య బీమా, ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య వ్యయం వాపసు, సామాజిక ఆరోగ్య బీమా కార్యక్రమాలు సహా) ప్రభుత్వ వాటా 2014-15 నాటికి ఆరోగ్యంపై మొత్తం వ్యయం (టిహెచ్‌ఇ) 5.7 శాతం కాగా, 2019-20లో 9.3 శాతానికి పెరిగింది. ఈ గణాంకాలను బట్టి 'ఎన్‌హెచ్‌పి-2017' నిర్దేశించిన మేరకు ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వ పెట్టుబడుల పెరుగుదలతోపాటు ఆరోగ్య పరిరక్షణలో వ్యక్తులపై ఆర్థిక భారం తగ్గింపు దిశగా సానుకూల మార్పు స్పష్టమవుతోంది.

ఈ మేరకు 'టిహెచ్‌ఇ'లో వాటాపరంగా ఆరోగ్యంపై సొంత వ్యయం (ఒఒపిఇ) 2014-15, 2019-20 సంవత్సరాల మధ్య క్రమేణా 62.6 శాతం నుంచి 47.1 శాతానికి తగ్గిపోవడం ఓ శుభపరిణామం. ఇక 'ఎన్‌హెచ్‌ఎ' తాత్కాలిక అంచనాల ప్రకారం 'ఒఒపిఇ' వాటా 2020-21లో 44.4 శాతానికి దిగిరాగా, 2021-22కల్లా అది 39.4 శాతానికి పడిపోవడం తగ్గుదల ధోరణి కొనసాగడానికి నిదర్శనం. ఈ విధంగా 2014-15 నుంచి కేవలం 7 సంవత్సరాల్లో 'ఒఒపిఇ' మునుపెన్నడూ ఎరుగని రీతిలో 37 శాతానికి దిగిరావడం దేశ పౌరులకు గణనీయ ఉపశమనమిచ్చింది. ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి పీడించిన (2020-21, 2021-22) సంవత్సరాల్లో కూడా 'ఒఒపిఇ'లో క్షీణత నమోదు కావడం గమనార్హం. అందునా వైరస్ ఉధృతి ఫలితంగా ఆరోగ్య సంరక్షణ అవసరం అత్యంత అధిక స్థాయికి చేరిన నేపథ్యంలో 'ఒఒపిఇ' తగ్గుదల అసాధారణం. మన ఆరోగ్య వ్యవస్థ పునరుత్థాన సమార్థ్యం, సేవల సౌలభ్యం, ఆర్థిక రక్షణ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యల ప్రభావం తదితరాలకు ఈ తగ్గుదల ఓ తిరుగులేని ఉదాహరణ.

గడచిన దశాబ్ద కాలంలో 'ఒఒపిఇ'లో స్థిరమైన తగ్గుదల ధోరణికి అనేక అంశాలు దోహదకారులుగా నిలిచాయి. వీటిలో 'ఎబి-పిఎంజెఎవై' ద్వారా ఆరోగ్య బీమా రక్షణ వల్ల ప్రజలు భారీ స్థాయిలో పొదుపు చేయగలగడం ముఖ్యాంశం. ఈ పథకం ప్రారంభమయ్యాక ఆస్పత్రులలో చేరిన 6.5 కోట్ల మందికిపైగా ప్రజలకు ఉచిత చికిత్స లభించడం ద్వారా 'ఒఒపిఇ' తగ్గుదలతో ₹1,35,000 కోట్ల మేర సంచిత ఆదా నమోదైనట్లు అంచనాలు పేర్కొంటున్నాయి. కేన్సర్ సహా తీవ్ర అనారోగ్యాలకు వైద్యంతోపాటు శస్త్రచికిత్సలు ఉచితంగా అందుబాటులోకి రావడంతో లబ్ధిదారులకు ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులపాలయ్యే బాధ తప్పింది. దేశవ్యాప్తంగా ప్రత్యేకించి... చికిత్స కోసం చేరిక, ప్రసవాలు వంటి వాటికోసం ప్రభుత్వ ఆస్పత్రులు, సౌకర్యాల వినియోగం పెరిగిందని జాతీయ నమూనా సర్వే (2017-18) పేర్కొంది. ఈ మేరకు ఉచిత అంబులెన్స్ సదుపాయం సహా ప్రభుత్వ ఆస్పత్రులలో ద్వితీయ-తృతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలు, ప్రధానమంత్రి జాతీయ



డయాలసిస్ కార్యక్రమం (దీనికింద 2016 నుంచి 2.59 కోట్ల మందికి ఉచిత డయాలసిస్ సదుపాయం లభించింది) వంటివి 'ఒఒపిఇ' తగ్గుదలకు కీలక దోహదకారులుగా నిలిచాయి. ఇక ప్రభుత్వ ఆస్పత్రులలో ఉచితంగా మందులు, రోగ నిర్ధారణ పరీక్షలు వంటివి అందుబాటులో ఉండటం సొంత వ్యయం తగ్గుదలకు ప్రధాన చోదకాలు. ఇందులో భాగంగా 1,69,000కు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు (ఎఎఎం, ఆరోగ్య శ్రేయో కేంద్రాలు)సహా ప్రభుత్వ ఆస్పత్రులలో మందుల లభ్యత, రోగనిర్ధారణ సేవల నిరంతర మెరుగుదలవల్ల పేద కుటుంబాలకు భారీగా సొమ్ము పొదుపైంది. ఈ మేరకు 'ఎఎఎం' ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా 105 రకాల మందులు, 14 రకాల రోగనిర్ధారణ పరీక్షలు ఉచితంగా లభిస్తున్నాయి. అలాగే 'ఎఎఎం' ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 172 రకాల మందులు, 63 రకాల రోగనిర్ధారణ పరీక్షలు ఉచితంగా అందించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. అంతేగాక 'ఎఎఎం'ల ద్వారా నిర్దేశిత అసాంక్రమిక వ్యాధుల (ఉదాహరణకు అధిక రక్తపోటు, మధుమేహం) ముందస్తు పరీక్ష, ఉచిత చికిత్స కూడా తప్పనిసరి చేయబడింది. వీటిద్వారా పేదలకు ఆరోగ్యకర జీవితం లభించడంతోపాటు భవిష్యత్తులో ప్రాణాంతక వ్యాధులతో విపరీత వ్యయం బారినపడకుండా రక్షణ లభిస్తుంది. దేశవ్యాప్తంగా నేడు అన్ని జిల్లాల్లోనూగల 10,000కుపైగా జనౌషధి కేంద్రాల ద్వారా 1,900కు పైగా నాణ్యమైన జనరిక్ మందులతోపాటు దాదాపు 300 శస్త్రచికిత్స పరికరాలు, వస్తువులు తక్కువ ధరకు లభిస్తున్నాయి. ఈ పథకం వల్ల 2014 నుంచి లబ్ధిదారులకు ₹28,000 కోట్లు ఆదా అయినట్లు అంచనాలు పేర్కొంటున్నాయి. అంతేగాక కరోనరీ స్టెంట్‌లు, ఆర్థోపెడిక్ మోకాలి ఇంప్లాంట్లు, కేన్సర్ మందులు, ఇతర ప్రాణరక్షక ఔషధాల ధరల నియంత్రణ ద్వారా ప్రజలకు ఏటా ₹27,000 కోట్ల దాకా ఆదా అవుతోంది. ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం పెరుగుదల ధోరణిని వరుస ఆర్థిక అధ్యయనాలు కూడా నివేదిస్తున్నాయి. ఈ మేరకు 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఈ వ్యయం నిష్పత్తి 'జిడిపి'లో 1.6 శాతం కాగా, 2021-22లో (సవరించిన అంచనాల మేరకు) 2.2 శాతంగా నమోదైంది. అయితే, ఆరోగ్య సేవలు-వస్తువులపై మాత్రమేగాక ప్రజారోగ్య సంబంధిత కీలక సామాజిక నిర్ణయాత్మకాంశాలైన నీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రభుత్వ వ్యయాన్నికూడా ఆర్థిక అధ్యయన అంచనాలు పరిగణనలోకి తీసుకుంటాయి.

ప్రజారోగ్యంపై పారిశుధ్యం, సురక్షిత తాగునీటి సరఫరా సానుకూల ప్రభావం చూపుతాయి. ఈ దిశగా 2019లో 'జల్ జీవన్ మిషన్' ప్రారంభించినపుడు దేశవ్యాప్తంగా కేవలం 3.23 కోట్ల (మొత్తం 19.4 కోట్లు) గ్రామీణ కుటుంబాలకు (అంటే 17శాతం) మాత్రమే కొళాయిల ద్వారా నీరు సరఫరా అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 14.7 కోట్ల గ్రామీణ కుటుంబాలకు (76 శాతం) ఇంటింటా కొళాయి కనెక్షన్ ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) నివేదిక ప్రకారం ప్రతి గ్రామీణ నివాసంలో కొళాయి నీరు అందుబాటులోకి వస్తే ఐదేళ్ల మొత్తం 4 లక్షల మందికి ప్రాణరక్షణ లభిస్తుంది. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్-గ్రామీణ (ఎస్‌బిఎం-జి) కార్యక్రమం ద్వారా భారతదేశాన్ని బహిరంగ విసర్జన రహితం (ఒడిఎఫ్)గా మార్చడం ద్వారా 2014-2019 అక్టోబరు మధ్య కాలంలో (అతిసారం, ప్రొటీన్ సహిత పోషకాహార లోపం వల్ల సంభవించే) 3,00,000కుపైగా మరణాలను నివారించినట్లు కూడా 'డబ్ల్యుహెచ్‌ఒ' నివేదిక అంచనా వేసింది. మొత్తంమీద ప్రజారోగ్యంపై ప్రభుత్వ వ్యయం పెరుగుదల, 'ఒఒపిఇ'లో స్థిరమైన తగ్గుదల ధోరణులతోపాటు ఆరోగ్య సంరక్షణపై 'జిహెచ్‌ఇ' సహా సామాజిక భద్రత పథకాల వాటా పెరుగుదల వంటివి దేశం మరింత ప్రగతిశీల ఆరోగ్య వ్యవస్థ వైపు సానుకూల రీతిలో పయనించడాన్ని సూచిస్తున్నాయి. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (వైద్య కళాశాలలు, కొత్త 'ఎయిమ్స్'ల ఏర్పాటు లక్ష్యం), ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ మౌలిక సదుపాయాల మిషన్ (సంక్లిష్ట సంరక్షణ విభాగాల సృష్టి వగైరాల కోసం) అత్యవసర ప్రతిస్పందక-ఆరోగ్య వ్యవస్థ సన్నద్ధత ప్యాకేజీ వంటి వివిధ పథకాల కింద మౌలిక తోడ్పాటు దిశగా నిధులు కేటాయించబడుతున్నాయి. అదేవిధంగా బాలలు-వయోజనుల కోసం 'ఐసియు' తదితర సదు-పాయాల కల్పన, దేశంలోని ఆరోగ్య మౌలిక సదుపాయాల బలోపేతం వంటి చర్యలను ప్రభుత్వం చేపడుతోంది. వీటితోపాటు 15వ ఆర్థిక సంఘం కేటాయించిన (₹70,000 కోట్లు) నిధుల నుంచి స్థానిక సంస్థలకు ఆరోగ్య గ్రాంట్ల రూపంలో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థకు ఆర్థిక సహాయం అందించబడుతోంది. ఈ మూలధన వ్యయాలతో దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ ఆస్తుల సృష్టితోపాటు దీర్ఘకాలిక ప్రభుత్వ రాబడి వ్యయాన్ని కూడా పెంచుతాయి. తద్వారా కేంద్ర, రాష్ట్రాల పరంగా మొత్తం ప్రభుత్వ ఆరోగ్య వ్యయం మరింత పెరుగుతుంది.

సమీప భవిష్యత్తులోనే సార్వత్రిక ఆరోగ్య రక్షణ స్వప్న సాకారం దిశగా భారత ఆరోగ్య వ్యవస్థ సంస్కరణ-సామర్థ్యం-పరివర్తన మార్గంలో పయనిస్తోంది. ఈ కృషి యావత్తూ సరైన దిశలో సాగుతున్నదని ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం పెంపు, 'ఒఒపిఇ' తగ్గింపు వంటి ఇటీవలి ధోరణులు స్పష్టం చేస్తున్నాయి.

## ఎంసిసి ఉల్లంఘనల పై అప్రమత్తంగా ఉంటూ నివేదికలు వెంటనే సమర్పించాలి

**మెదక్ జిల్లా రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్**
**సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పనితీరును పరిశీలించిన రాహుల్ రాజ్**

మెదక్ ప్రజాజ్యోతి : 03

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్రమ నగదు, మధ్యం జప్తు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు,1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో గమనించే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు మొదలగు నివేదికలను ప్రతిరోజు సకాలంలో సమర్పించాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్నికల సమీకృత ఫిర్యాదులు పర్యవేక్షణ కేంద్రం ను,




మీడియం సందీప్ ఎం సి ఎం సి మీడియా సెంటర్ ను, నోడల్ ఆఫీసర్ రామచంద్ర రాజు తో కలిసి పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం లో జీపీ ఏస్ మానిటరింగ్, 1950 కాల్ సెంటర్, కంట్రోల్ రూం, సి - విజిల్, ఎంసీఎంసి, సోషల్ మీడియా విభాగాల పనితీరును ఈ సందర్భంగా ఈ డి యం సందీప్ నోడల్ ఆఫీసర్ రామచంద్ర రాజు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వివరించారు. ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం పనితీరు పట్ల రిటర్నింగ్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు.

## మోత్కూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం వీధి నాటకం ప్రారంభం

**దోమ మే 3 (ప్రజా జ్యోతి) :**
మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం వీధి నాటకం ప్రారంభం జరిగింది.పూర్వపు మన సంస్కృతి సాంప్రదాయాలు మ-రవకుండా నేటి తరాల వారికి తెలియజేయడం వాటిని భావితరాలకు అందించడం ఎంతో అవసరం ఉ





ంది.నాటకోపాధ్యాయుడు గెరిగెంటి క్రిష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు కొందరూ పాత్రధారులు గా ఈ నాటకం రోజు విడిచి రోజు నాలుగు రోజులు కొనసాగనుంది.ఈ నాటకాన్ని తిలకించడానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.అదేవిధంగా ఈ కార్యక్రమం లో గ్రామంలోని పెద్దలు బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్,ఎంపిటిసి మల్లేశం, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ఆనంద్, గోపాల్, రాఘవేందర్ రెడ్డి, చంద్రకాంత్, గుర్రప్ప,రాములు, నర్సింలు, టిఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్రావ్, గ్రామస్తులు రవి కుమార్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, విఠలయ్య, మల్లేశం, శివ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నా బలం..నా బలగం.. :మంత్రి దామోదర రాజనర్సింహ

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** టేక్మాల్ అల్లాదుర్గం మండలలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ముస్లాపూర్ యంజిఎస్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ మరియు పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నా విజయానికి కారకులు కాబట్టి మీరే నా బలం నా బలగం అని





అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 40 రోజుల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. పనులు ప్రారంభించడం కూడా జరిగింది టేక్మాల్ మండలానికి 25 కోట్ల అభివృద్ధి పనులను చేస్తున్నానని ఆయన అన్నారు కొత్త రోడ్ల నిర్మాణం కానీ మరమ్మత్తులు కానీ స్కూల్స్ కానీ కాలేజీలో కానీ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కే గ్యాస్ సిలిండర్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు పేద కుటుంబాలకు మంచి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు అవకాశం కల్పించామని అన్నారు అలాగే గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీల్లో ఇంకా రైతు రుణమాఫీ పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది రైతు రుణమాఫీ ఆగస్టు 15 తారీకు లోపు రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పదు కచ్చితంగా ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తామని ఆయన అన్నారు ఆందోల్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇదే సురేష్ షెట్కర్ నేషనల్ హైవే కొరకు 3500 కోట్లు తెచ్చిన ఘనత సురేష్ శెట్కార్ దే అని అన్నారు. మరి పనులు చేసి స్థానికంగా ఉండే నాయకున్ని గెలిపించుకుందామన్నారు. తన బిజినెస్ లను కాపాడుకోవడం కోసం పార్టీలు మారి పదేళ్లు పాలించి ఏమి చేయని బిబి పాటిల్ ఇప్పుడు దేవుళ్ళ పేరుతో రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం శ్రీరాముడు అందరికీ దేవుడు కేవలం బీజేపీ వాళ్లకు మాత్రమే కాదని వాళ్లు గుర్తుపెట్టుకోవాలని అన్నారు.మరోపక్క హామీలు ఇచ్చి అమలు చేయని బిఆర్ఎస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు అని అన్నారు. ఈ ఆందోల్ నియోజకవర్గానికి జేఎన్టియు ను తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కస్తూర్బా గాంధీ స్కూల్ ,మోడల్ స్కూల్స్, మార్కెట్ యార్డులు, గురుకులాలు,పాలిటెక్నిక్ కాలేజీలు, మహిళా డిగ్రీ కళాశాల ఇలా ఎన్నో అద్భుతమైనటువంటి పనులు చేసి పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు చేసింది ఏమి లేదన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేస్తుందని ఈ కుల గణన ఎందుకు ఉపయోగపడుతుందంటే ఏ కులంలో ఆర్థికంగా ఎంతమంది వెనకబడి ఉన్నారు అన్నది తెలిస్తే వారికి కాంగ్రెస్ ప్రభుత్వంఅండగా ఉంటుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కుల గణన జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు .ఇందులో పని చేసే ప్రతి కూలీలకు రోజుకు 400 రూపాయల చొప్పున పెంచుతున్నామని అలాగే పట్టణ ప్రాంతాలలో లేని ఉపాధి హామీ పథకాన్ని మున్సిపల్ పరిధిలో కూడా ప్రారంభిస్తామని అన్నారు. ఇలా నాలుగు సంవత్సరాల పైన పదవి కాలం ఉంది ఎన్నో పనులు చేసుకుందాం అందరు కలిసికట్టుగా ఉండండి గ్రూపు రాజకీయాలు చేయకండి సమిష్టి కృషితో సమగ్రమైనటువంటి అవగాహనతో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేయాలని కార్యకర్తలను కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ గెలిపించుకోవాలి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ,జూకల్ ఎమ్మెల్యే లక్ష్మికాంత్ ,ఏఐసిసి క్రిష్ణ నాథ్ ,ఎల్లారెడ్డి మాజీ ఏనుగు రవీందర్ రెడ్డి మరియు టేక్మాల్ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్,అలాదుర్గం మండల అధ్యక్షులు శేష రెడ్డి,టెక్మల్ మండల మాజీ అధ్యక్షులు మాన్ కిషన్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**రిజర్వేషన్లు కాపాడే బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తది**
**మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం**
**దేశవ్యాప్తంగా కుల గణన చేపడతాం**
**అల్లాదుర్గం -సంగిపేట్ చౌరస్తాలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తా**
**కార్యకర్తల విస్తృత సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

అల్లాదుర్గం మే 03 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం జహీరాబాద్ పార్లమెంట్ స్థానంపై కాంగ్రెస్ జెండా ఎగరేవేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రులు దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ ఫంక్షన్ హాల్ లో అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కుటుంబ పాలనను చరమగీతం పాడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అదే ఉత్సవంతో జహీరాబాద్ స్థానం గెలుపు కోసం సమన్వయంతో కృషి చేయాలని మంత్రి కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేసిందని, జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఈ పథకాలు అమలు చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన చేసి మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, రాజ్యాంగ పరిరక్షణతో పాటు రిజర్వేషన్లు కాపాడుకునే ఆవశ్యకత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వ ఏర్పడిన నాలుగు నెలల్లోనే ఆందోల్ నియోజవర్గంలో 500 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని కాంగ్రెస్ పార్టీ అంటే అభివృద్ధి అని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కేజీబీవి పాఠశాలలు, గురుకులాలు, పాలిటెక్నిక్, జేఎన్టీయూ, నాణ్యమైన ప్రమాణాలు కలిగిన విద్యా కేంద్రాన్ని నెలకొల్పి అందోల్ నియోజకవర్గంనీ ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అందోల్ నియోజకవర్గం పరిధిలోని సంగుపేట్ చౌరస్తా, అల్లాదుర్గం చౌరస్తా లో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, పరిశ్రమలు వస్తే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వచ్చే నాలుగు నెలలు స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని కష్టపడే పని చేసే కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా స్వీప్ ఫలితాలను సాధిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. జైరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెత్కార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని, గెలుపుకోసం అందరూ ఐక్యమత్యంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నారాయణఖేడ్, జూకల్ ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, లక్ష్మీకాంతరావు, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, అల్లాదుర్గం, టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొప్పుల శేషారెడ్డి, నిమ్మ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు కిషన్, సుభాష్ రావు, బలరాం,నరసింహారెడ్డి, తో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

## –కాంగ్రెస్ బిజెపి ఒక్కటే :టిఆర్ఎస్ మెదక్ ఎంపీ వెంకట్రామిరెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 3**

ఉచిత హామీలతో ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలో సాధించినాక మాట తప్పిన కాంగ్రెస్ నాయకులకు ఓట్లతో బుద్ధి చెప్పాలని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. 100 కోట్ల నిదితో ట్రస్ట్ ఏర్పాటు చేసి నర్సాపూర్ నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు చదువు అందించడంతోపాటు పెళ్లిళ్లకు ఉచితంగా ఫంక్షన్ హాల్ లు అందజేస్తామన్నారు. ప్రజా జీవితంలో ఉండి కలెక్టర్ గా పనిచేసి ఇక్కడ నియోజకవర్గ ప్రజలకు అనుభవం కలిగిన వ్యక్తిని అని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చే ఆదరణ చూసి కేసీఆర్ నాకు ఎంపీగా అవకాశం ఇచ్చారని తెలిపారు. ఎంపీగా గెలిపిస్తే ప్రజా సేవకునిగా మీ ముందుకు వచ్చి తోడుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి అధికారులకు ప్రజలకు పరిచయం అనుభవం కలిగిన వ్యక్తిని అన్నారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ నేను సాధారణ మహిళను కాదు ఉక్కు మహిళను అని తెలుసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు. ఐదు సంవత్సరాల నుంచి నర్సాపూర్ గడ్డపై రాజకీయ అనుభవం కలిగి ఎవరికి భయపడకుండా ప్రజాసేవ చేస్తున్నానని పేర్కొన్నారు. కౌడిపల్లి నర్సాపూర్ అడ్డా టిఆర్ఎస్ గా మార్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు మోసపూరిత గ్యారెంటీలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని ఈసారి బిఆర్ ఎస్ నురెట్టింపు మెజారిటీతో బి ఆర్ ఎస్ కు ఓట్లు వేయాలని ప్రజలకు సూచించారు. ప్రజలు కార్యకర్తలు భయపడకుండా బిఆర్ఎస్ పార్టీ వైపు ఓట్లు వేసి సేవా కార్యక్రమాలు చేసుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఉంచాలన్నారు. ఎంతమంది నాయకులను ఇబ్బందులకు గురిచేసినా నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ బిజెపి వి బూటకపు మాటలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు 7500 500 బోనస్ తో పాటు రైతుబంధు 15000 ఎకరాకు ఇస్తానని మాయమాటలు చెప్పి గద్దెనెక్కి హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిపాడు. ఇప్పటికే రైతులు వారి ధాన్యం కోసి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం నిలువ ఉందని, ఇది వరి ధాన్యం కోసే సమయం కాదు నాట్లు వేసే సమయం అని ప్రజలకు సూచించారు. రేవంత్ రెడ్డి యువకుడు చిన్న వయసు నేను కూడా నమ్మి 50 ఎకరాలలో వరి పంట వేసి మోసపోయానని తెలిపారు. అబద్ధం ఆడిన వారికి ఓటుతోనే సమాధానం చెప్పాలన్నారు. రైతు శ్రమకూర్చి పెట్టుబడి పెట్టించిన పంటకు సమయానికి కరెంటు లేక నీరు లేకపోవడంతో నష్టపోతాడు అన్న విషయం గుర్తించినప్పుడే నాయకుని లక్షణాలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పుడే కరెంటు కోతలు ,ట్రాన్స్ఫార్మర్ లు,మోటర్లు కాలిపోతున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ హయాంలో 24 గంటల కరెంటు ఇచ్చి రైతులను ఆదుకున్నాడని గుర్తు చేశారు. పదేళ్ల పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు




లేకుండా పంటలు పండించుకుని లబ్ది పొందారున్నారు. పరిపాలించే సత్తా లేకుంటే రాజకీయం చేయొద్దన్నారు. అబద్దాలకోరు రేవంత్ అని ఏది అమలు చేయక ఎందుకోసం పరిపాలిస్తున్నాడని గుర్తు చేశారు. ఉచిత బస్సులతో మహిళలకు గౌరవం పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరాలంటే మూడు లక్షల కోట్లు కావాలని ప్రజలకు సూచించారు. బిజెపి దేవుళ్ళ తో ప్రచారం, కాంగ్రెస్ కులంతో ప్రచారం చేస్తున్నాయని ప్రజలు సేవ చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అబద్ధాలు చెప్పే బిజెపి కాంగ్రెస్ నాయకులకు వార్తలు పెడితే మళ్లీ ప్రజల్లోకి రారని తెలిపారు. బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, జడ్పిటిసి కవిత, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్, చంద్ర గౌడ్, మహిపాల్ రెడ్డి,దుర్గా రెడ్డి, సింగయ్యపల్లి గోపి, కాంతారావు, శ్యాంసుందర్ దూద్య సత్తయ్య రమేష్ గౌడ్ కిషోర్ గౌడ్ మోహన్ నాయక్ చంద్రశేఖర్ గుప్తా వెంకట్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు ఉన్నారు.

# మొనాకో ఈ ప్రిక్స్ లో మిచ్ ఎవాన్స్ విజయం

**హైదరాబాద్, మే 03 (ప్రజా జ్యోతి) :** మిచ్ ఎవాన్స్ 2024 మొనాకో ఇ-ప్రిక్స్‌లో విజయం సాధించారు. అతను నాయకత్వం వహించిన నాలుగు మునుపటి మిస్‌ల పరంపరను బద్దలు కొట్టాడు. కానీ ప్రిన్సిపాలిటీలో విజయం సాధించలేకపోయాడు. ఇవాన్స్ జాగ్వార్ టీసీఎస్ రేసింగ్ సహచరుడు నిక్ కాసిడీ అద్భుతమైన



వన్–టూ ముగింపును సాధించారు. జట్టు వ్యూహాన్ని సంపూర్ణంగా అమలు చేశారు. ఫార్ములా ఈ చరిత్రలో జట్టు యొక్క రెండవ విజయాన్ని నమోదు చేశారు.

చారిత్రాత్మక జీ పీ లేఅవుట్ ఆరవ మొనాకో ఈ–ప్రిక్స్ సమయంలో 197 ఓవర్‌టేక్‌లు అనేక నాటకీయ సంఘటనలను చూసింది. మోంటే కార్లో యొక్క ఈ కార్యక్రమానికి మొనాకో రాజ కుటుంబం బాక్సింగ్ సూపర్ స్టార్ ఆంథోనీ జాషువా హాజరయ్యారు. మోంటే కార్లో, మొనాకో లో మిచ్ ఎవాన్స్ 2024 మొనాకో ఇ–ప్రిక్స్‌లో విజయం సాధించాడు, అతను ముందున్న నాలుగు మిస్‌ల వరుసను అధిగమించాడు. అతని జాగ్వార్ టీసీఎస్ రేసింగ్ సహచరుడు నిక్ కాసిడీకి నాయకత్వం వహించాడు. ఎవాన్స్ జట్టు యొక్క వ్యూహాన్ని దోషరహితంగా అమలు చేశాడు, బ్రిటిష్ జట్టుకు ఆధిపత్యంగా ఒకటి–రెండు ముగింపును అందించాడు. అటాక్ మోడ్ బూస్ట్‌ల యొక్క వ్యూహాత్మక వినియోగంతో సహా వారి వ్యూహాలు, ఎవాన్స్‌ను అతని మొదటి మొనాకో విజయానికి ఫార్ములా ఈలో జాగ్వార్ టీసీఎస్ రేసింగ్ యొక్క రెండవ వన్–టూ ముగింపుకు దారితీసింది.

# బైండింగ్ ఒప్పందాన్ని కుదు-ర్చుకున్న అర్జాస్ స్టీల్

**హైదరాబాద్, మే 03 (ప్రజా జ్యోతి) :**


సందూర్ మాంగనీస్ అండ్ ఐరన్ ఓర్స్ లిమిటెడ్, ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ఏడీవీ పార్ట్నర్స్ కలసి స్మియోర్ ద్వారా అర్జాస్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్(అర్జాస్) వ్యూహాత్మక వ్యాపార కొనుగోలుకు సంబంధించి బైండింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు స్మియోర్ మేనేజింగ్ డైరెక్టర్ బహిర్జి ఏ.గోర్పడే శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అర్జాస్‌పై నియంత్రణ వాటాను పొందేందుకు ఆసియా–కేంద్రీకృత ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ఏడీవీ పార్ట్ నర్స్ తో అనుబంధంగా ఉన్న ఒక సంస్థతో షేర్ కొనుగోలు ఒప్పందం(ఎస్పిఎ)పై సంతకం చేసిందన్నారు. లావాదేవీ రూ.3 వేల కోట్ల ఎంటర్‌ప్రైజ్ విలువతో అంగీకరించ బడిందన్నారు. సంబంధిత నియంత్రణ ఆమోదాలు, ముగింపు షరతులకు లోబడి ఉంటుందన్నారు. ఈ లావాదేవీ ద్వారా, ఏడీవీ తన భారతదేశ పోర్ట్ ఫోలియో నుండి మరొక విజయవంతమైన నిష్క్రమణను గుర్తుచేసేలా అర్జాస్‌పై తన ఆసక్తిని పూర్తిగా ఉపసంహరిం చుకుంటుందని తెలిపారు. ఏడీవీ పార్ట్నర్స్ కు అనుబంధంగా ఉన్న సంస్థ నుండి అర్జాస్ ను నియంత్రించే ఈ సముపార్జన ప్రత్యేక స్టీల్స్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీలో స్మైర్ ముందడుగును సూచిస్తుందన్నారు. అర్జాస్ పూర్తిగా సమీకృత ప్రత్యేక ఉక్కు కంపెనీ, ప్రత్యేక ఉక్కు ఉత్పత్తుల టాప్ 5 తయారీ దారులలో ఒకటి అన్నారు. శ్రీధర్, విశ్వేశ్వరన్ నాయకత్వంలో ఇప్పటికే ఉన్న అర్జాస్ టీమ్‌తో కలిసి పని చేయడానికి మేం ఎదురు చూస్తున్నాం అన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించండి

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపు

**అచ్చంపేట మే 3 ప్రజా జ్యోతి**

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బల్మూర్ లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్



వంశీకృష్ణ బల్మూరు మండలం బాణాల రామాజీ పల్లి గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు

గ్రామంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న డాక్టర్ మల్లు రవి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల తర్వాత ఆరు గ్యారెంటీలు పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. బల్మూర్ మండలం బాణాల గ్రామంలో ఎంపీ అభ్యర్థి మల్లు రవి గారికి మద్దతుగా ప్రచారం చేస్తున్న అచ్చంపేట శాసన సభ్యుడు చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం బాణాల గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ వైపే మొగ్గ చూపుతున్న బాణాల



గ్రామం బాణాలగ్రామంలో కాంగ్రెస్ పార్టీకే అండగా ఉంటామని తేల్చిచెప్పిన మెజారిటీ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో బల్మూరు మండల్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట రెడ్డి, ఓ బి సి జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ గౌడ్,అనంతవరం మాజీ సర్పంచి నర్సింగ్ రావు, బల్మూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, బల్మూర్ మండల్ ఉపాధ్యక్షుడు మషన్న,బల్మూర్ మండల్ ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్,బిక్యీ నాయక్,దేశ్య నాయక్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండల్,శ్యామ్, మహేష్,రాజు,రవి,జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# పూర్తిస్థాయిలో బూత్ స్థాయి కమిటీల నియామకం...

## గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు తెలపాలి...

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్...

కూకట్ పల్లి, మే 03 (ప్రజా జ్యోతి) :

బూత్ కమిటీ ఏజెంట్ గా నియమితులైన ప్రతి ఒక్కరు తమ డివిజన్ పరిధిలోని ప్రతి గడప వెళ్లాలని పార్టీ మ్యానిఫెస్టో ను ప్రజలకు అందజేసి కాంగ్రెస్ కే ఓటు వేసేలా చూడాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. పూర్తిస్థాయిలో బూత్ కమిటీల నియామకం అనంతరం ఏజెంట్స్ ఆయా డివిజన్ల లో డివిజన్ అధ్యక్షులు, స్థానిక నాయకులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి అల్లాపూర్ కెపిహెచ్బి బాలాజీ నగర్ తో పాటు శుక్రవారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో బాలనగర్ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై బూత్ ఏజెంట్స్ నిర్వహించాల్సిన పాత్ర పై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాన్ని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలని తీసుకు వెళ్లి ప్రజలకు వివరించి వారి మనసులను చూరగొనాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి, టిపిసిసి ప్రతినిధులు సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, సంజీ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మయ్య, మధు గౌడ్, టైగర్ యాదగిరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మోత్కుపల్లి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం

### టి-పిసిసి ఓబిసిసెల్ స్టేట్ కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్

**హైదరాబాద్, మే 03 (ప్రజా జ్యోతి) :** బిజెపికి మద్దతు ఇస్తున్న ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగతో కలిసి మాదిగలకు ఎంపి టిక్కెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచే చర్యలకు పాల్పడిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు చేసిన వ్యాఖ్యలను టి-పిసిసి ఓబిసిసెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. సిఎం రేవంత్ రెడ్డిపై



మోత్కువల్లి అవాకులు చవాకులు పేలుతున్నారని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీనియర్ రాజకీయ నాయకుడిగా మోత్కుపల్లిని గౌరవిస్తామని, కానీ ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మోత్కుపల్లి పార్టీ సిద్ధాంతాలు తెలుసుకోకుండా ఇష్టాను సారంగా పార్టీపై అక్కసు వెళ్ళగక్కడం సరికాదన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు వరంగల్ లోకసభ స్థానం కేటాయించడం ఏవిధంగా అన్యాయం అవుతుందో చెప్పాలన్నారు. మాదిగ జాతిలోని ఉపకులానికి చట్ట సభల్లో అడుగుపెట్టె అర్హత లేదా అని ప్రశ్నించారు. 30 ఏళ్ళుగా మాదిగ జాతి, ఉపకులాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని ప్రకటించిన కృష్ణమాదిగ ఉప కులాల గొంతు నొక్కె పనికి పూనుకోవడం దారుణమన్నారు. ఇప్పటికైన మోత్కుపల్లి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పాటుపడాలని సూచించారు. మాదిగలు, బిసిలు, కృష్ణమాదిగతో కలిసి దీక్ష, ధర్నాలు చేవడతామని ప్రకటించిన మోత్కుపల్లి విరమించుకోవాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి కృష్ణమాదిగతో కలిసి పనిచేసుకోవాలని, అంతేకాని కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తే సహించేది లేదని విక్రమ్ యాదవ్ హెచ్చరించారు.

## రాంగ్ రూట్ డ్రైవింగ్ పై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక దృష్టి

**శేరిలింగంపల్లి,మే03(ప్రజాజ్యోతి):**



జాయింట్ కమీషనర్ అఫ్ పోలీస్ ట్రాఫిక్, సైబరాబాద్ డి. జోయెల్ డేవిస్, ఐపీఎస్, శుక్రవారం ట్రాఫిక్ సిబ్బంది తో రాంగ్ రూట్ డ్రైవింగ్ అనే అంశంపై సైబరాబాద్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ సీపీ



మాట్లాడుతూ..ఇతరుల ప్రాణాలకు, వ్యక్తిగత భద్రతకు హాని కలిగించే విధంగా నిర్లక్ష్యంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసినందుకు 2024 ఏప్రిల్ నెలలో 239 వాహనదారులపై సెక్షన్ 336 ఐపిసి ప్రకారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఎఫ్ఆర్ఐ లు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ముఖ్యంగా అధికారులందరికీ ఈ కింది సూచనలు చేయడం జరిగింది.రాంగ్ సైడ్ డ్రైవింగ్ ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఎన్ఫోర్స్మెంట్ చేయాలనీ సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించేలా సీసీటీవీలో నిఘా ఉంచాలని సూచించారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో మాదాపూర్ మేడ్చల్ ట్రాఫిక్ డిసిపి డివి శ్రీనివాసరావు,ఐపీఎస్, ట్రాఫిక్ ఏడీసీలు, ఏసీపీలు ఇన్స్పెక్టర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో కొనసాగుతున్న చేరికల పర్వం

**అందోల్, మే3 (ప్రజాజ్యోతి):**
జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అందోల్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీలో నిత్యం చేరికలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అందోల్





నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలం బుడ్డాయిపల్లి, బిజ్లిపూర్, భూత్కూర్ గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది ముఖ్య కార్యకర్తలు వట్టిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ జోషి ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో సంగారెడ్డిలోని మంత్రి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వచ్చిన ముఖ్య నాయకులకు మంత్రి దామోదర్ రాజనర్సింహా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు, గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు.

**దివ్యాంగ కార్యకర్త ప్రసాద్ పై మంత్రి ఆప్యాయత:**

చేరికల సందర్భంగా బిజ్లిపూర్ గ్రామానికి చెందిన ప్రసాద్ అనే దివ్యాంగ కార్యకర్త బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వచ్చిన విషయం తెలుసుకొని మంత్రి స్వయంగా వెళ్లి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దివ్యాంగ కార్యకర్త ప్రసాద్ పై మంత్రి దామోదర్ రాజనర్సింహ చూపిన ఆప్యాయత,



అనురాగం పట్ల కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రసాద్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. చేరికల కార్యక్రమంలో వట్టిపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ పెద్దన్న అరుగొండ శివశంకర్, పి.మాధవి, ఎ.మల్లేశం, వీరేశం, పి.నర్సింలు. పి.మురళి తదితర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**-అందోల్-జోగిపేట మున్సిపాలిటీ నుండి మరో 30మంది**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో ఆందోల్ - జోగిపేట మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు కు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 30 మంది ముఖ్య కార్యకర్తలు పార్టీలో చేరారు. పట్నం యాదగిరి, పడిగె శివశంకర్, పి. నాగరాజు, కే. రాజు, పూసల శ్రీకాంత్, సోమ రవి, ఏ. చంద్రశేఖర్, కమ్మరి అనిల్, యాదగిరి, ఏ. ఆనంద్ , ఎస్. కిరణ్, కె. శివ, బి. వెంకటేష్, మండల శ్రీనివాస్, వి.మల్లేశంతో పాటు ఇతర నాయకులు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఆందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కౌన్సిలర్ పిట్ల భాగ్యలక్ష్మి, లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజెపి పార్టీలను తరిమికొట్టాలి

### కారు గుర్తుకే ఓటేసి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి

### ఈర్లపల్లీ ఎన్కేపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

**చేవెళ్ల మే 03(ప్రజా జ్యోతి):**
పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను తరిమికొట్టాలని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. కాసాని గెలుపు కోసం చేవెళ్ల మండలం ఈర్లపల్లి ఎన్కెపల్లి ఎన్కేపల్లి ఎక్స్ రోడ్ లో ఈర్లపల్లి ఉపసర్పంచ్ స్వర్ణలత భాస్కర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ పాల్గొని కారు గుర్తుకే ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ప్రజలు తరిమికొట్టాలని ఇటు రాష్ట్రంలో దేశంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ దేశంలో గత ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ యువతకుసంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లధనాన్ని ప్రజల అకౌంట్లో వేస్తానని, పంటకు గిట్టుబాటు ధరలు ఇస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ బిజెపి రెండు ఒకటేనని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండే వారని కాంగ్రెస్ పాలన రాగానే ప్రజలకు కష్టాలు కన్నీళ్లనే మిగిల్చిందన్నారు. రాష్ట్రంలో కాలం తెచ్చిన కరువు కాదని ఇది కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అని అన్నారు. రంజిత్ రెడ్డి కొండ విశ్వేశ్వర్ రెడ్డిలకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిందే బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. అధికార దాహంతో గత ఎన్నికల్లో ఓడిపోగానే రంజిత్ రెడ్డి అధికారం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని రంజిత్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి కోట్లు సంపాదించారే తప్ప ప్రజల్లో నమ్మకాన్ని సంపాదించలేరని ఎద్దేవా చేశారు. చెవిలో ప్రాంత అభివృద్ధి కొరకు టిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.చేవెళ్ల పార్లమెంట్లో రెండు అగ్రవర్ణాల వ్యక్తులకు బలహీన వర్గాల వ్యక్తికి మధ్య జరుగుతున్న పోరాటమని దళిత బహుజనులంతా



కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతిచ్చి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చేవెళ్ల కాసాని గెలుపు కోసం ప్రతి కార్యకర్త నాయకులు సమిష్టి కృషితో పనిచేసి చేవెళ్లలో కాసానిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి,మద్దెల చింటు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింలు, ఏఎంసీ డైరెక్టర్లు వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రాములు, మాజీ సర్పంచ్ అంజన్ గౌడ్ మల్లారెడ్డి,శంకర్,భాను తేజ, వెంకటయ్య, కసిరే వెంకటేష్, కుమార్, రాజు, శివకుమార్, నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శేరి రాజు, ఊరడి రాంప్రసాద్, మహేందర్, శేఖర్, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, పల్గుట్ట శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, ఈర్ల పల్లీ వార్డు సభ్యులు ఎండి మోదిన్ష, సిహెచ్ శ్రీహరి, కొండ సురేష్, సిహెచ్ రాజేష్, సురేష్, రాములు, రామచంద్రయ్య, లక్ష్మయ్య నర్సింలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడబోతుంది

## బిజెపి అధికారంలోకి వస్తే మీడియా సమావేశాలు కూడా ఉంటాయో లేదో..?

### తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్

### షాద్ నగర్ లో మీడియా ప్రతినిధుల సమావేశం

**నందిగామ, మే 03(ప్రజాజ్యోతి):**
దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, శాసన కార్య నిర్వాహక న్యాయ వ్యవస్థ సైతం విధ్వంసం అవుతుందని రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని ప్రజాస్వామ్య విలువలు పెరగాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపి జేఏసీ ) కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులను ప్రజలు నిలదీయాలని ప్రజాస్వామ్యం అంటే స్వేచ్ఛ సమానత్వం అన్నారు. ప్రేమ పునాది మీదనే సమాజ నిర్మాణం జరగాలని కానీ నేడు దేశంలో రాను రాను మానవ సంబంధాలు కోల్పోతున్నామని సమాజంలో కనీస విలువలు ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు నేటి పాలకులు తూట్లు పొడుస్తూ ప్రశ్నించే మేధావులను రచయితలను న్యాయవాదులను జర్నలిస్టులను అక్రమ కేసులతో జైల్లో నిర్బంధిస్తున్నారని మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థలు మరింత విధ్వంసం అయ్యే అవకాశాలు ఉన్నాయని 2024 తర్వాత మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే జర్నలిస్టులతో కలిసి ఇలాంటి మీడియా సమావేశాలు ఉంటాయో లేదో అనే అనుమానం తలెత్తుతుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సింది మేధావులు కవులు రచయితలు జర్నలిస్టులే కాదు ప్రజలు కూడా చైతన్యవంతమై ప్రశ్నించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అని కానీ ప్రస్తుతం ప్రజల మధ్య కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని వాటి ద్వారా ప్రజలకు ఎలాంటి ఉపయోగంలేదన్నారు. అభివృద్ధి గురించి ఎంతో చెప్తున్నా అస్సలు ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాల తీరును ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి వస్తున్న




నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల వ్యాప్తంగా 10 రోజులపాటు ఈ మీడియా సమావేశాలు కొనసాగుతాయన్నారు. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ప్రొఫెసర్ వనమాల, రాఘవాచారి, రవిచంద్ర, ప్రజా సంఘాల నాయకులు వెంకటరమణ, జనార్దన్ అర్జునప్ప, రవీంద్రనాథ్, రాము, అనంతయ్య, కరుణాకర్, బాల్ రాజ్, బీజిలిసత్యం, బుస జంగయ్య, మందారం నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు తప్ప.. అంతా ఉత్తిదే

## అచ్చంపేట నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ ఎన్. నవీన్ రెడ్డి

## కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో హామీలేవీ నెరవేరవు

**కొత్తూరు మే 03 (ప్రజా జ్యోతి)**
కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో ఉచితబస్సు తప్ప.. ఇతర హామీలేవి అమలు కావడం లేదని అచ్చంపేట నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ ఎన్. నవీన్ రెడ్డి ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కెసిఆర్ ప్రచార ధాటికి తట్టుకోలేక ఆయన ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధిస్తే.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 96 గంటలు అవిశ్రాంతంగా పనిచేస్తారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు నష్టపోతున్నారని, కరీంనగర్ జిల్లాలో వడ్లు కొనడం లేదని, వాటిని ఆరబెట్టుకున్న ఓ రైతు కుప్పకూలి గుండెఆగి మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకంతో ఆటోరిక్షా కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో అంత దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఈ ఏడాది కాళేశ్వరం ప్రాజెక్టు నీరు ఎందుకు రాలేదంటూ ప్రజలను ఈ సందర్భంగా నవీన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోందని, రైతుబంధు ఇవ్వడం లేదని, అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణకు న్యాయం చేసేందుకు తనగొంతులో ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతానని స్పష్టం చేశారు. బీజేపీ మోదీ ప్రభుత్వం గోదావరి నీళ్లను తీసుకుపోతోందని, సీఎం రేవంత్‌రెడ్డి మౌనంగా ఉన్నారని మండిపడ్డారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో



టిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ ప్రవీణ్ కుమార్ విజయభేరి మోగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉచిత బస్సు తప్ప.. అంతా ఉత్తిదే : షాబాద్ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి

## బిఆర్ ఎస్ ప్రచారంలో పాల్గొన్న అప్పారెడ్డిగూడ మన్మర్రి గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు

## కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో హామీలేవీ నెరవేరవు

**షాబాద్ ప్రజా జ్యోతి(03.05.2024**
)కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో ఉచితబస్సు తప్ప.. ఇతర హామీలేవి అమలు కావడం లేదని జడ్పీటీసీ అవినాష్ రెడ్డి . పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా షాబాద్ మండలం మన్మర్రి అప్పరెడ్డి గూడ మన్మర్రి గ్రామాలలో చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కెసిఆర్ ప్రచార ధాటికి తట్టుకోలేక ఆయన ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధిస్తే.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 96 గంటలు అవిశ్రాంతంగా పనిచేస్తారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు నష్టపోతున్నారని, కరీంనగర్ జిల్లాలో వడ్లు కొనడం లేదని, వాటిని ఆరబెట్టుకున్న ఓ రైతు కుప్పకూలి గుండెఆగి మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకంతో ఆటోరిక్షా కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో అంత దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఈ ఏడాది కాళేశ్వరం ప్రాజెక్టు నీరు ఎందుకు రాలేదంటూ ప్రజలను ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి ప్రశ్నించారు . కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోందని, రైతుబంధు ఇవ్వడం లేదని, అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణకు న్యాయం





చేసేందుకు తనగొంతులో ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతానని స్పష్టం చేశారు. బీజేపీ మోదీ ప్రభుత్వం గోదావరి నీళ్లను తీసుకుపోతోందని, సీఎం రేవంత్‌రెడ్డి మౌనంగా ఉన్నారని మండిపడ్డారు..

# బీజేపీకి రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు

## చేవెళ్ల గడ్డపైన కాషాయం జెండా ఎగరడం ఖాయం

## బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు అశోక్ యాదవ్ ధీమా వ్యక్తం చేశాడు

**మొయినాబాద్: మే 03 (ప్రజా జ్యోతి)**
పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ మెజార్టీ ఎంపీ స్థానాలను గెలుచుకోవడం ఖాయమని, చేవెళ్ల ఎంపీగా కొండాను గెలిపించుకొనే భాద్యత అందరిపై ఉందని మొయినాబాద్ మండల బీజేపీ ఓబీసీ విభాగం అద్యక్షుడు అశోక్ యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం



ఆయన మండల పరిధిలోని అజీజ్ నగర్ లో బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ...చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పంచెకట్టు విధానాన్ని హేళన చేయడం కాంగ్రెస్ నాయకులకు విక్రు బుద్ధికి నిదర్శనమన్నారు. వ్యక్తిగత విషయాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణలు, ప్రకటనలు చేయడం మానుకోవాలని హితావు పలికారు. కేంద్రంలో వచ్చేది మోడీ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ పార్టీకి రెండు అంకెల సంఖ్యల సీట్లు కూడా రావాలని చెప్పారు. చేవెళ్ల గడ్డపై ఎంపీగా కొండా విశ్వేశ్వ రెడ్డిని గెలిపించుకునేంత వరకు బీజేపీ శ్రేణులు ఈ 9 రోజులు కష్టపడి పనిచేయాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని నిరుపేదల కుటుంబాల్లో ఆనందాలను వెదజల్లిందని వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి బీజేపీకి ఓటు వేసే విధంగా నాయకులు కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలని చెప్పారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను బీజేపీ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం బీజేపీ రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి పని చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం మండలాద్యక్షుడు శ్రీకాంత్, ప్రదాన కార్యదర్శి రాజుగౌడ్, నాయకులు వడ్ల నర్సింహ్మాచారి, దానయ్య, ముత్యాలు, నర్సింహ్మ యాదవ్, అల్లం రఘుగౌడ్. మహేష్ బాబు ముదిరాజ్. తదితరులు ఉన్నారు.

# జోరుగా బిజెపి ఇంటింటి ప్రచారం

**అందోల్, మే03 (ప్రజాజ్యోతి):**
అందోల్ నియోజకవర్గ పరిధిలోని పుల్కల్ మండలంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మిన్పూర్ గ్రామం, మిన్పూర్ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పేదలకోసం అమలు చేస్తున్న



సంక్షేమ పథకాలను వివరిస్తూ.. సాకారమైన రామ మందిర విశిష్టత చెబుతూ.. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి జహీరాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ ని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో సాగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పుల్కల్ మండల అధ్యక్షులు కుమ్మరి పండరి, మండల కోఆర్డినేటర్ సుమన్, బీజేవైఎం అధ్యక్షులు మహేందర్, ఉపాధ్యక్షులు వరప్రసాద్, మండల కార్యదర్శి బాలు, భూత్ అధ్యక్షులు సాయి, లక్ష్మణ్, నాగరాజు, మండల సీనియర్ నాయకులు నర్సింలు, పొట్టి నగేష్, తాండ ఉప సర్పంచ్ ప్రవీణ్, వార్డు మెంబర్ గోవింద్, సిహెచ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టు వదలని నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు

**- విద్యార్థులను సన్మానించిన మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్**

**- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం**

**యాచారం, మే 03 (ప్రజాజ్యోతి):** ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారు మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించగలుగుతారని మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని నందివనపర్తికి చెందిన సైతాన్ ఝాన్సీ శ్రీ చైతన్య స్కూల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిపిఏ 10/10. సాధించగా అదే గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన



ముచ్చర్ల చందు జీపీఏ 9.5 తో ప్రథమ స్థానంలో నిలవడంతో గ్రామ మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ ఝాన్సీని, చందును గ్రామస్తులతో కలిసి అభినందించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఉత్తమ ఫలితాల సాధనలో వీరు మార్గదర్శకంగా నిలవాలని భావిస్తున్నామని అన్నారు. చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కఠోర దీక్ష, పట్టు వదలని నిరంతర సాధనను అలవర్చుకొని చదవడం వల్లే ఉన్నత ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. విద్యార్థుల ప్రతిభను సానబెడుతూ విద్యార్థులను అద్భుతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రమేష్, ముచ్చర్ల సతీష్, బర్ల శ్రీశైలం యాదవ్, తల్లిదండ్రులు ఇతరులు ఉన్నారు.

# పిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ని మర్యాదపూర్వం కలిసిన పిడికిటి గోపాల్

కూకట్ పల్లి, మే 03 (ప్రజా జ్యోతి) :
బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో కీలకంగా పనిచేసిన పిడికిటి గోపాల్ చౌదరి కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా శుక్రవారం పిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ని వారి కార్యాలయంలో పిడికిటి గోపాల్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.



# ప్లాటినం ఆభరణాలతో 'అక్షయ తృతీయ' జరుపుకోండి

**శేరిలింగంపల్లి,మే03(ప్రజాజ్యోతి):** హిందూ సంస్కృతిలో అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ అక్షయ తృతీయ'ఈ పవిత్రమైన రోజున బంగారాన్ని కొని తేవడాన్ని అదృష్టంగా భావిస్తారు. అందుకే అక్షయ తృతీయ వచ్చిందంటే బంగారం దుకాణాలు కళకళలాడుతూ ఉంటాయి.ఈ సంవత్సరం ఈ పండుగ



మే 10, 2024న పడింది.ప్లాటినం ఆభరణాలతో అక్షయ తృతీయ ను జరుపుకోవడం అంటే అదృష్టాన్ని తెచ్చుకోవడమే. ప్లాటినం ఆభరణాలు 95 శాతం స్వచ్ఛతతో ఈ సందర్భం తాలుకా స్ఫూర్తిని సంపూర్ణంగా ప్రతిబింబిస్తాయి.అరుదైన, స్వచ్ఛమైన లోహాలలో ఇది ఒకటి. ప్లాటినం సహజంగా తెల్లగా ఉంటుంది.

శుభ కార్యాలకు తగిన ఎంపికగా భావిస్తారు. స్వచ్ఛత కారణంగా ప్లాటినం ఆభరణాలను ప్రత్యేకంగా ఇష్టపడతారు.ప్లాటినం ఆభరణాలతో అక్షయ తృతీయను స్మరించుకోవాలని చూస్తున్న వినియోగదారులకు విభిన్న శ్రేణి ఆభరణాలు కలవు.మహిళల కోసం 'ప్లాటినం ఎవారా',పురుషుల కోసం 'మెన్ ఆఫ్ ప్లాటినం' ఆభరణాలు ఉన్నాయి. జంటల కోసం ప్లాటినం లవ్ బ్యాండ్‌లు కలవు. పవిత్ర చిహ్నాలను కోరుకునే వారి కోసం ప్లాటినమ్‌లో దేవతా లాకెట్టులు కూడా ఉన్నాయి. వినియోగదారులు అక్షయ తృతీయ వేడుకలను విలువైన ప్లాటినం ఆభరణాలతో ఎలివేట్ చేసుకోవచ్చు. ప్లాటినం ఆభరణాలు సంప్రదాయ, ఆధునికతను మిళితం చేయడంతో తరతరాలుగా శాశ్వతమైన శ్రేయస్సు, అందానికి ప్రతీకగా నిలిచాయి. ప్రతి దానిపై ఉన్న 'పీటీ 950' స్వచ్ఛతను సూచిస్తుంది. ఇది అక్షయ తృతీయ వేడుకలకు తగిన ఎంపిక అవుతుంది.ఈ సందర్భంగా పీజీఐ ఇండియా ఎండీ వైశాలి బెనర్జీ మాట్లాడుతూ ప్లాటినం ఆభరణాలు వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ప్లాటినం ముఖ్యమైన మైలురాళ్ళు, ప్రత్యేక సందర్భాలు,పండుగలను జరుపుకోవడానికి ఎంపిక చేసుకునే విధంగా మారిందన్నారు.ముఖ్యంగా స్వచ్ఛత, మన్నికతో ముడిపడి ఉందన్నారు. ఇది 'నిజమైన తెలుపు'కు నిదర్శనమన్నారు. క్లాసిక్ డిజైన్‌లు, వినూత్న క్రియేషన్‌లు అక్షయ తృతీయకు సరిగ్గా సరిపోతాయన్నారు.ఇది అరుదైన, విలువైన, ప్రామాణికమైన వాటన్నింటినీ సూచిస్తుందన్నారు. అందరికి సంతోషకరమైన,ఉత్సాహభరితమైన అక్షయ తృతీయ కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ కల్యాణ్ జ్యువెలర్స్‌లో మా కస్టమర్ల అవసరాలు తీర్చడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విభిన్న ఆభరణాల డిజైన్‌లను అందిస్తున్నామన్నారు. అక్షయ తృతీయ వంటి శుభ సందర్భాలలో విలువైన ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇది సరైన సమయంగా భావిస్తున్నారని, ప్లాటినం ఆభరణాలు సరైన ఎంపిక అవుతుందన్నారు. సానుకూల దృక్పథంతో ఈ సంవత్సరం కూడా ఈ సందర్భాన్ని ఘనంగా జరుపుకోవడానికి వినియోగదారులు ఉన్నారన్నారు. విభిన్న ధరల వద్ద వివిధ రకాల డైనమిక్ ప్లాటినం ఆభరణాల డిజైన్లు ఉన్నాయన్నారు.



# ఓ వలసవాది నీకు కొండను విమర్శించే హక్కు లేదు

## నీ ఆశ నీ శ్వాస చెవెళ్ల భూముల మీదే .. వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్

## బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం

**చేవెళ్ల మే 03(ప్రజా జ్యోతి):**
వలసవాది రంజిత్ రెడ్డి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని విమర్శించే హక్కు నీకు లేదని నీ ఆశ శ్వాస చేవెళ్ల భూముల మీదేనని బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... రంజిత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోమని వ్యక్తిగతంగా మాట్లాడే హక్కు నీకు ఎక్కడిదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆడు గ్యారంటీలను అమలు చేస్తామని గ్యారంటీలకే గ్యారంటీ లేకుండా చేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని అసలు బస్సులే లేకుండా చేశారన్నారు. ప్రభుత్వం అభివృద్ధిని మరిచి రాజకీయాలే మాట్లాడితే అభివృద్ధి ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. రేవంత్ కు నిధులు కావాలని మోడీని పెదన్న అన్నాడు. రేవంత్ రెడ్డి కేసీఆర్ తిట్టి అధికారంలోకి వచ్చాడన్నారు. వేరే పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి రేవంత్ రెడ్డి అందరినీ చేర్చుకుంటున్నాడని పార్టీ మారే వారికి సిగ్గు లేకపోగా పార్టీలో చేర్చుకునే నీకన్నా సిగ్గు ఉండాలి కదా అని అన్నారు.

చేవెళ్ల నుంచి సునీత మహేందర్ రెడ్డి ఇక్కడి నుంచి ఎందుకు మార్చారో చెప్పాలన్నారు.రంజిత్ రెడ్డికి చేవెళ్ల ప్రజలు ఆశ శ్వాస కాదు చేవెళ్లలో భూములు కొన్న వాటి మీదనే నీ ఆశ శ్వాస అని అన్నారు.5 సంవత్సరాలలో ఈ గ్రామానికి రోడ్డు వేశావో ఈ గ్రామ సమస్యలను పరిష్కరించావో ఏ గ్రామాన్ని అభివృద్ధి చేశావో చెప్పాలన్నారు. రంజిత్ రెడ్డి నీ ఫామ్ హౌస్ కి రోడ్డు ఉంటే పారిపోతుందా నియోజకవర్గంలో గ్రామాలకు రోడ్లు వద్ద అని అడిగారు.చేవెళ్ల స్టేడియం కు ఇంద్రారెడ్డి పేరు ఎలా మారుస్తావ్ అని చేవెళ్ల ప్రాంతంలో ప్రతి ప్రజల గుండెల్లో ఇంద్ర రెడ్డి ఉన్నాడని స్టేడియం నిర్మాణం కోసం సొంత నిధులు ఎక్కడినుంచి వచ్చాయో చెప్పాలన్నారు.కోడిగుడ్డు ఉద్యోగం చేసిన నీవు కోట్ల రూపాయలు ఎలా వచ్చాయ్ చెప్పాలన్నారు. కోడి గుడ్ల కుంభ కోణం తో నీవు ప్రజలను మోసం చేసింది నిజం కాదా.నీవు కేటీఆర్ కలిసి హనుమాన్ టెంపుల్ కూల్చి అపార్ట్మెంట్ నిర్మిస్తలేరా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు నువ్వు కేటీఆర్ కు బినామీ కాదా అని సూటిగా ప్రశ్నించారు.మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు.కేంద్రంలో 10 సంవత్సరాలు మచ్చలేని, స్కాములు లేని ప్రభుత్వం మాది అన్నారు. ఇప్పటికే




మొదటి దశ ప్రచారం అయిపోయిందన్నారు.

ఐదు సంవత్సరాలలో నీవు ఏమి అభివృద్ధి చేసావో శ్వేతా పత్రం విడుదల చేయాలన్నారు.కేసీఆర్ పుణ్యం వల్ల నీవు ఎంపీ అయినవన్నారు. ఇప్పుడు రంగులు మారుస్తు అబద్ధాలు ఆడటం మానుకో అన్నారు.. 400 సీట్లు బిజెపికి వస్తే దేశాన్ని సురక్షితంగా ఉంచాలని సంస్కృతి సంప్రదాయాలను కాపాడడం కోసం దేశ సమగ్ర అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించాలన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని ప్రతిపక్షాలు ప్రజలకు మభ్యపెడుతున్నారన్నారు. బిజెపి పార్టీ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉందన్నారు. బిజెపి పార్టీ ఒక మైనార్టీని ఎస్సీ ని ఎస్టీ లను రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపి పార్టీది అన్నారు. దేశంలో మోడీ చేవెళ్లలో కొండా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల్గరి రమణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, శర్వ లింగం, కృష్ణమోహన్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

## గ్రామాలలో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**చేవెళ్ల మే 03(ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లి, ఖానాపూర్, నాంచేర్ ఇంద్ర రెడ్డి నగర్, మడికట్టు గ్రామాలలో హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో దేశంలో సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండాల రాములు,డిసిసి ఉపాధ్యక్షుడు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చాన్ పాషా, సోషల్ మీడియా ఇన్చార్జ్ బురన్ సురేష్, మద్దెల జంగయ్య, జనార్ధన్, గజ్జల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి కనిపించని నాలుగో స్తంభం జర్నలిజం

- ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా పనిచేస్తూ..!
- కంటికి కనిపించని మూల స్తంభం జర్నలిజం..! - ప్రతి సమస్యపై స్పందించి ఆయుధం కలం..!
- రోజురోజుకు కుంగిపోతున్న జర్నలిజం..! - వెలకట్టలేని జర్నలిజానికి విలువ ఎక్కడ..?





**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 03** ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం, దానిని రక్షించడం. విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం అనేవి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం లక్ష్యాలు ఆఫ్రికాలోని చాలా దేశాల్లో పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు ఉండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991, ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీవరకు ఆఫ్రికాలోని నమీబియా దేశపు విండ్ హాక్ నగరంలో సమావేశం ఏర్పాటుచేసి, పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన అనేక తీర్మానాలు వచ్చాయి. ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993, డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

### ప్రపంచ పత్రికా స్వేచ్ఛా..!

ప్రస్తుత ప్రపంచ పర్యావరణ సంక్షోభం నేపథ్యంలో జర్నలిజం యొక్క ప్రాముఖ్యత మరియు భావ ప్రకటనా స్వేచ్ఛకు అంకితం ప్రపంచ పర్యావరణ సంక్షోభం మరియు దాని పర్యవసానాల యొక్క అన్ని అంశాల గురించి అవగాహన ప్రజాస్వామ్య సమాజాలను నిర్మించడానికి అవసరం. ఈ ప్రయోజనం కోసం జర్నలిస్టు పని అనివార్యం అని చెప్పవచ్చు.

### పరిశోదాత్మక పరిశీలనతో వెలికితీత...!

సరఫరా,సమస్యలు, వాతావరణ వలసలు, వెలికితీత పరిశ్రమలు, అక్రమ మైనింగ్, కాలుష్యం, వేటాడటం, జంతు అక్రమ రవాణా, అటవీ నిర్మూలన లేదా వాతావరణ మార్పు వంటి సమకాలీన సమస్యలపై సమాచారాన్ని వెతకడం,ప్రచారం చేయడంలో పాత్రికేయులు గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి మరియు ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడానికి ఈ సమస్యల దృశ్యమానతను నిర్ధారించడం చాలా కీలకం. ప్రపంచంలోని ట్రిపుల్ ప్లానెటరీ సంక్షోభం-వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం వాయు కాలుష్యం డిస్ తప్పుడు సమాచార ప్రచారాలు జ్ఞానం శాస్త్రీయ పరిశోధన పద్ధతులను సవాలు చేస్తారు.

### సైన్స్ యొక్క ప్రామాణికతపై..!

సైన్స్ పరంగా దాడులు బహువచనం సమాచార బహిరంగ చర్చకు తీవ్రమైన ముప్పును కలిగిస్తాయి. వాస్తవానికి, వాతావరణ మార్పుల గురించి తప్పుదారి పట్టించే తప్పుడు సమాచారం, కొన్ని సందర్భాల్లో, వాటిని పరిష్కరించడానికి అంతర్జాతీయ ప్రయత్నాలను బలహీనపరుస్తుంది.

### స్థిరమైన అభివృద్ధిని సాధించడానికి...!

జర్నలిస్టులు పర్యావరణ సమస్యలు వాటి పర్యవసానాలతో పాటు సాధ్యమయ్యే పరిష్కారాలపై ఖచ్చితంగా, సమయాను కూలంగా సమగ్రంగా నివేదించడం అవసరం ఉంది దీనికి సమగ్ర వ్యూహం అవసరం జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నిరోధించడం మరియు రక్షించడం.జర్నలిజం ద్వారా అసత్య ,తప్పుడుసమాచారాన్ని ఎదుర్కోవడంతో పాటు, భావ ప్రకటనా స్వేచ్ఛ, శాస్త్రీయ పరిశోధన స్వేచ్ఛ మరియు సమాచారానికి సంబంధించిన కీలక వనరులకు ప్రాప్యత హక్కులను నిర్ధారించడం. మీడియా, ముఖ్యంగా ప్రాంతీయ, స్థానిక, స్వదేశీ లేదా కమ్యూనిటీ ఆధారిత మీడియా యొక్క బహుళత్వం, వైవిధ్యం సాధ్యతను ప్రచారం చేయడం. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల గవర్నెన్స్ కోసంయుఎన్ఈఎస్సిఓ యొక్క మార్గదర్శకాలలో సూచించినట్లుగా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల పరిపాలన సాంకేతిక సంస్థల యొక్క పారదర్శకత, వారి జవాబుదారీతనం, తగిన శ్రద్ధ, వినియోగదారు సాధికారత మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాల ఆధారంగా కంటెంట్ నియంత్రణ క్యూరేషన్‌ను పెంపొందించేలా నిర్ధారిస్తుంది. డిజిటల్ వాతావరణంలో నిమగ్న మవ్వడానికి విమర్శనాత్మకంగా ఆలోచించడానికి నైపుణ్యాలు కలిగిన వినియోగదారులను శక్తివంతం చేయడానికి మీడియా సమాచార అక్షరాస్యత ప్రోగ్రామ్‌లను ప్రచారం చేయడం కోసం.

### జర్నలిజానికి ఉండాల్సిన స్వేచ్ఛ..?

న్యూస్ క్లిక్, బిబిసి వంటివి ప్రభుత్వా గ్రహాన్ని చవిచూస్తున్నాయి.అందుకే కదా అంతర్జాతీయ స్థాయి-ంలో పత్రికా స్వేచ్ఛలో మనం 161 స్థానంలో వున్నాం.అంతే కాకుండా, తరచూ మీడియాపై ఆంక్షలు అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నము. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి అని ఏ పత్రికైనా, పౌరుడు అయినా మాట్లాడితే ముఖ్యంగా ప్రశ్నించే గొంతులను నేటి పాలకులు అణగ దొక్కుతున్నారు. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. సరికదా దాదాపు ప్రతీ పార్టీ ఒక ఛానల్, పత్రిక నడుపుతూ పాలక పక్షాలకు కొమ్ము కాస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు నిజాయితీగా పని చేయాలంటే పత్రికలకు, సోషల్ మీడియాకు, ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛ ఉండాలి. రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రతీ ఒక్కరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉండాలి.

# అసలు కామారెడ్డిలో ఏం జరుగుతోంది..?

- ఎవరికి వారే హెూరాహెూరీ
- ప్రాధాన్యత లేదంటున్న తాజా మాజీ పార్టీ నాయకులు..?
- ఇటీవల ఓ పార్టీ కార్యక్రమంలో ప్రాధాన్యత లేదని..?
- పరేషాన్ లో తాజా మాజీ అధికార పార్టీ,
- పార్టీ క్యాడర్ కూడా లేకుండా పోయిందని మేధావి వర్గం..?
- అంతా ఆ అధికార పార్టీ నాయకుడి వ్యవధిలో వ్యవహారమంతా..?
- మా పార్టీ క్యాడర్ లేకుండా చేస్తున్నారు...?
- ఆ పార్టీ వర్గం పట్టించుకోని మీడియా..?
- సుమారు ఐదుగురి కేనా కట్న కానుకలు?










**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 03.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో హెూరాహెూరీగా పలు పార్టీలు జోరుగా ఉపందుకున్నాయి. అదే ఊపులో ఒకరిని మించి ఒకరు పోటీ తత్వాన్ని నిరూపిం చుకున్నారు ప్రధాన పార్టీలు కుల సంఘాలపై ఫోకస్ కనపడని ప్రచారాలు డీలపడ్డ బిఆర్ పార్టీ నాయకులుపార్టీల నాయకుల జాడ ఎక్కడపట్టించుకోని పాత్రికేయులను, ఆఫీసుల చుట్టూతింపుకుంటున్న వైనం, చూడగానే తిరిగెసిన ముఖం? దాచేసుకుంటున్న వైనం!నిరుత్సవంలో బిఆర్ఎస్ కార్యకర్తలు? తీర్థ ప్రసాదాలు ఆ ఐదుగురికేనా..? పెద్దాయనను ఓడగొట్టింది కామారెడ్డి గ్రూపు రాజకీయాలే అని గుసగుసలు,మళ్లీ గ్రూప్ రాజకీయాలే ఎంపీ అభ్యర్థికి తలనొప్పులు గా మారాయి? మొన్నటికి మొన్న కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కు పది మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు మద్దతు ఇవ్వడంలో మర్మమేమిటి అని ఆశ్చర్య పడుతున్న ప్రజలు!తరువాత పార్టీలోని విభేదాల కారణంగా నువ్వెంత నేనెంత అనే స్థానా స్థాయికి చేరుకున్న వైనం.? ముఖ్య పార్టీ కార్యక్రమానికి ఆ పార్టీ ముఖ్య అనుచరుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి నాయకులు, సీనియర్ లీడర్లు, సంబంధిత అధ్యక్షులు ఎవరు కూడా హాజరు కాకపోవడం శోచనీయాంశం..? ఇదే అదునుగా అధికార పార్టీ పగ్గాలు చేపట్టి సత్తా చాటి గెలుపొందిన విషయం తెలిసింది.

### అయితే ఎంపీ ఎలక్షన్ లలో..?

కొందరు ముఖ్య నాయకులు ఓ పార్టీ వర్గానికి చెందినవారు. రాజకీయాలకతీతంగా తమకేమి తెలవదు తెలియదన్నట్టు, తమను పట్టించుకోవడం లేదని పార్టీలో వర్గ విభేదాలు జరిగే జరుగుతున్నాయని అందుకే పార్టీకి కొన్ని రోజులు దూరంగా ఉంటున్నామని కార్యకర్తలలో అసంతృప్తి.? ముఖ్యంగా ఓ పార్టీ కార్యక్రమానికి సీనియర్ నేత హాజరైతే ఆ పార్టీ యొక్క జిల్లా అధ్యక్షుడు హాజరు కాలేదని, పట్టించుకోలేదని తమకేమీ తెలియదు అన్నట్టు తెలిసిన వెంటనే ఆ పార్టీ యొక్క పెద్దాయన మొట్టికాయలు వేశారని కార్యకర్తలు గుసగుస లాడుతున్నారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం ఒక్కసారిగా పార్టీ వర్గాలలో అనుమానాలు రేకెత్తాయి. పోటీలో నిలబడిన వ్యక్తికి వెన్నుదండూగా ఉండాల్సింది పోయి పక్క పక్కన గ్రూపు రాజకీయాలు చేయడం మానుకుంటే పార్టీకి విలువ ఉంటుందని మేధావి వర్గం ఓవైపు భావిస్తోంది.

### తాజా మాజీలు ప్రజలతో..?

ప్రజలతో మమేకంగా ఉంటున్నామని పార్టీ వర్గాలకు తెలిసే విధంగా చిన్నచిన్న పార్టీలో సైతం వదలడం లేదు శుభకార్యాలకు, అదేవిధంగా అశుభకార్యాలకు వెళ్లి వారిని పరామర్శించడం వారికి ఎంతో కొంత సహాయం చేసి పార్టీ క్యాడర్ను నిలబెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ముమ్మరంగా ప్రచారం కొనసాగుతోంది.

### మీడియాను పట్టించుకోవడమే లేదు..?

గత శాసనసభ ఎలక్షన్ లలో ఎవరికి వారే యమునా తీరుగా ప్రవర్తించడం వలన అప్పటి అధికార పార్టీ క్యాడర్ కామారెడ్డిలో చేజారిపోయింది. ఇది ముమ్మాటికి వాస్తవం ఆ పార్టీ కోవట్లు గా పనిచేసిన నాయకుల అసమర్థత వలన లేక ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్న వారు పూర్తిగా సహకరించకపోవడం వలననా..? అదే కోణంలో మీడియా వాళ్ళు ప్రశ్నించారు. ఈ యొక్క విషయం ఆ పార్టీ పెద్దాయన వరకు తెలిసిన విషయం విధితమే. అయితే మీడియా వాళ్లతో ఏమవుతుంది. అనే ధీమాతో కొందరు పార్టీ నాయకులు విరివిగా ఎవరికి వారే ప్రచారాలు కొనసాగిస్తూ ప్రజలలోకి పార్టీ మేనిఫెస్టోను తీసుకుపోవడంలో ఫెయిల్ అయ్యారని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.? ఇన్చార్జిలు సైతం పట్టించుకోకపోవడం దీనికి కారణమా..?

### ప్రస్తుత తరుణంలో ఎంపీ అభ్యర్థిగా సహకారం..?

ప్రస్తుత లోక్సభ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థికి పూర్తి సహకారాలు అందడం లేదని ఇందుకు కారణం పార్టీ విభధాలే కారణం అని పార్టీ శ్రేణులు,చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా పార్టీ పెద్దాయన గత శాసనసభ ఎన్నికలలో పోటీ చేయడమే ఈ వర్గ విభేదాలు ప్రారంభమయ్యాయ? లేక సమన్వయ లోపం వలన పార్టీ క్యాడర్, విలువలు ఇచ్చుకోక ప్రోటోకాల్ పాటించక, జరిగిన తప్పిదామా అనే కోణంలో పార్టీ నేతలు కామారెడ్డి పై స్పెషల్ గా ఫోకస్ పెట్టినట్లు సమాచారం.

# ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజాపాలన

– సొంతగూటికి నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట్) మే 3** బిబిపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం విధితమే శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో నాగరాజ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయనకు షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ రానున్న జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపు కొరకు తన వంతు కృషి చేస్తానన్నారు అలాగే ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో మా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు మాందాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం 1 అధ్యక్షులు చింతర్ల మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, కమ్మరి రంజిత్ కుమార్, సాకలి స్వామీ, రొడ్డ లింగం, దుర్గాగౌడ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలియాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్, జిల్లా కార్యదర్శి భూమాగౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ కుమార్, నాగేశ్వర్,చంద్రా గౌడ్, సలీం , మండల కో ఆప్షన్ సభ్యుడు ఆసీఫ్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ సినియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రోడ్డ రాజు,శ్రీకాంత్ రెడ్డి, రొడ్డ బాబు, దయానంద్ గౌడ్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ సమయం పెంపుపై ప్రజలలో అవగాహన నిమిత్తం గ్రామాలలో ఆడియో ద్వారా విస్తృత ప్రచారం

– కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 3.** ఓటు ప్రాముఖ్యత, అదనంగా ఒక గంట పోలింగ్ సమయం పెంపుపై ప్రజలలో అవగాహన నిమిత్తం గ్రామాలలో ఆడియో ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు నిర్భయంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఓటువేసేందుకు అని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మే 13 న ఉదయం 7 నుండి సాయంత్రం 6 జరిగే పోలింగ్ లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా వంద శాతం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసి ఓటు ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసేలా అవగాహన కల్గిస్తున్నామన్నారు. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రం, బూత్ నెంబరు వివరాలు తెలుసుకొనుటకు నిరంతరం పనే చేసే హెల్ప్ లైన్ 1950 నెంబరు ద్వారా కానీ, www.voters.eci.gov.in, www.ceotelangana.nic.in వెబ్సైట్ల ద్వారా గాని, ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా కానీ తెలుసుకోవచ్చన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి

– బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సంక్షేమం



**నాగిరెడ్డిపేట మే 03(ప్రజా జ్యోతి)** జహీరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని మండల నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని పోచారం, వదలపర్తి గ్రామలలో జహీరాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి ప్రచారం చేయడం జరిగింది. ప్రచారంలో భాగంగా గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కెసిఆర్ గత పది సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడ్డారన్నారు.కెసిఆర్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలే కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరిచారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం సిగ్గుచేటు అన్నారు.బీఆర్ఎస్ గెలిస్తేనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని . రానున్న పార్లమెంట్ ఎన్నికలో బిఆర్ ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, నాయకులు మోతే శ్రీనివాస్, దారబోయిన కృష్ణ, చెట్టుకింద శ్రీనివాస్, రాజిరెడ్డి, దుర్గారెడ్డి,మంగలి యాదగిరి , బాబురావు, హనుమంత్ రెడ్డి గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బికనూర్) మే 3.** శుక్రవారం భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్, భిక్నూర్ సొసైటీ మాజీ చైర్మన్ జేపీ సిద్దగౌడ్ గారు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన సిద్దగౌడ్ కి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలో ఇంటింటికి ప్రచారం చేసి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీ తీసుకువస్తాం అని సిద్దగౌడ్ తెలిపారు.



## చెరుకూరు గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి మే 3( ప్రజా జ్యోతి) :** వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో శుక్రవారం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించే వ్యూహాలపై చర్చించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం పార్టీలకతీతంగా ముందుకు రావాలని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గంలో గ్రామాల వారీగా ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమయ్య,మాజీ ఉపసర్పంచ్ నరసింహముదిరాజ్, గ్రామస్తులు మైసయ్య, ఎండి అలీ, లాలయ్య, యాదయ్య, మల్లయ్య జంగయ్య, రామచంద్రయ్య, వెంకటయ్య, కొండల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో గంజాయి పట్టివేత



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 03 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో కాచ్వార్ గ్రామ శివారులో గల మహాలక్ష్మి దాబాలో వంట పని చేసే అనిల్ పాండే అనే వ్యక్తి మహారాష్ట్ర,రాష్ట్రానికి చెందిన వ్యక్తి దాబాలో పనిచేస్తూ గంజాయి అమ్ముతున్నాడు అన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 80 గ్రాముల గంజాయి పట్టుకోని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి విచారణ అనంతరం అట్టి గంజాయి 80 గ్రాములు ఉందని అక్రమంగా గంజాయి నిల్వ ఉంచి అమ్ముతున్న అనిల్ పాండే పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ గారు తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయి పొలంలో గాని, పెరటిలో గాని పెంచిన మరియు నిల్వ ఉంచి అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 03 :** పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో బాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీ ఎర్రవల్లి చౌరస్తా లో ఆదివారం జరుగు భారీ బహిరంగ సభకు రానున్న సందర్భంగా హెలిప్యాడ్,వి ఐ పి పార్కింగ్, ట్రాఫిక్ రూట్లు,సభా స్థలికి వచ్చి వెళ్లే దారులు,జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ రితిరాజ్ పరిశీలించారు.ఆనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ కె.గుణ శేఖర్,10వ, బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య,డి.ఎస్పీ సత్యనారాయణ,సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్,ఆలంపూర్ సి ఐ రవి బాబు,అర్ ఐ వెంకటేష్,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### జోగులాంబ గద్వాల జిల్లాను

# రద్దు చేస్తే మరో ఉద్యమానికి సిద్ధం

– ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 03 :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, కొట్లాడి సాధించుకొని తెచ్చుకున్న రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజాభిష్టానం మేరకు జోగులాంబ గద్వాల జిల్లాను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆనాడు గద్వాల నియోజకవర్గంలో సబ్బండ వర్గాల ప్రజల పోరాటం ఫలితంగా 2016 అక్టోబర్ 16వ, తేదీన జోగులాంబ గద్వాల జిల్లాను సాధించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ప్రజలకు పరిపాలన సులభంగా ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా మెం-త్తం 33 జిల్లాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన సులభంగా జరిగే విధంగా ప్రతి జిల్లాకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్పీ కార్యాలయం,మెడికల్ కాలేజీ కేటాయించడం జరిగింది.ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 140 రోజులకే పిచ్చి తుగ్లక్ పాలన తలపిస్తూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల 6 గ్యారంటీలకు అమలు పై, అభివృద్ధి పై దృష్టి పెట్టలేదు. ప్రజల సమస్యపై ఏనాడు కూడా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించలేదు.కానీ జిల్లాలను రద్దు చేయాలని కమిటీని ఏర్పాటు చేసి ప్రజలకు సులభంగా జరుగుతున్న పరిపాలనను మళ్లీ ఒకసారి పూర్వం ఏ విధంగా ఉండేదో అదే విధంగా వచ్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలను రద్దు చేస్తానన్న ఆలోచనను వెనక్కు తీసుకోవాలి.లేకపోతే భవిష్యత్తులో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన మానుకోవాలి.ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీ ల పైన దృష్టి పెట్టి ప్రజలను అభివృద్ధికి కృషి చేయాలని సూచిస్తున్నాం. జిల్లాను రద్దు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్,కౌన్సిలర్స్ మురళి,నాగిరెడ్డి,నరహరి శ్రీనివాసులు,గద్వాల టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవిందు,ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, అన్వర్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొరేపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే03:** నారాయణపేట జిల్లా మద్దూర్ దోరేపల్లి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం సుమారుగా 5 గంటల ప్రాంతంలో రోడ్డు జరిగింది. ప్రమాదంలో తునికి చిన్న వెంకటరాములు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో అక్కడికే మృతి చెందినాడు నారాయణపేట నుంచి షిఫ్ట్ వెహికల్ లో వలపల్లి రాములు డ్రైవింగ్ చేసుకుంటూ మృతుడితోపాటు కోస్గి వైపు వెళుతుండగా మార్గమధ్యలో దూరేపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టడంతో కో -డ్రైవర్ సీట్ లో ఉన్నటువంటి వ్యక్తి తునికి చిన్న వెంకట రాములు ప్రమాద స్థలంలో మ-రణించినాడు కారు నడిపిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

## పోలీస్ తనిఖీల్లో రూ.4,21,000లు సీజ్

**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 03 :** లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో,సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో ఈ రోజు రూ.4,21,000లను పోలీస్ అధికారులు సీజ్ చేసి,జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.గట్టు మండల కేంద్రములో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.2,49,000లు,బల్గెర చెక్ పోస్టు వద్ద చేపట్టిన వాహన తనిఖీలో రూ. 92,000లు,రాజోలి మండల కేంద్రం లో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.80,000లు, మొత్తం రూ.4,21,000లను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి,జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు, పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.



## దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యం

– బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నీరు కంటి రాఘవేందర్ గౌడ్

– మున్సిపాలిటీ 12వ వార్డులో ఇంటింటా ప్రచారం



**కల్వకుర్తి మే 3 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ దేశాలలోని భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నీరకంటి రాఘవేందర్ గౌడ్ అన్నారు కల్వకుర్తి మున్సిపాలిటీలోని 12 వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేస్తూ నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భారత్ ప్రసాద్ ని భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాంభూపాల్ రెడ్డి, గంగాధర్ చారి, రాజు సాగర్, శ్రీకాంత్, బాలకృష్ణ, గణేష్ ,నరేష్, సాయి చరణ్ ,నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోని అభివృద్ధి సాధ్యం

– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

– వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**కల్వకుర్తి మే 3 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మాజీమంత్రి చిత్రాంజన్ దాస్, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం లోని వివిధ గ్రామాల కు చెందిన 100 మంది వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ,కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ వస్తే రాష్ట్రంలో అన్ని పథకాలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, పేద ప్రజలే కాంగ్రెస్ కు దేవుళ్ళు అన్నారు.దేవుళ్ళ పేరు మీద బిజెపి రాజకీయం చేస్తుందని, గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసిందేమి లేదని ఆయన విమర్శించారు.నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి ని ఆదరించి, మే 13న పార్లమెంటు ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కల్వకుర్తి మండల ఇన్చార్జి ఇంద్ర శోభన్ ,కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి , కౌన్సిలర్ ఎజాజ్, సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు సంతు యాదవ్,శశి కుమార్ గౌడ్, రామాంజనేయులు, పలు గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం

– బీసీలందరూ ఏకమవ్వాలి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



**తాండూర్ మే 3 ప్రజా జ్యోతి:-** ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల సందర్బంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా తాండూర్ మండలం చెన్గేష్పూర్, కోనాపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ యువ నాయకుడు ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ను లోక్ సభ ఎన్నికలలో గెలిపించడంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వరుని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాల్ రాజ్, నరేష్ గ్రామస్తులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన 6 వ వార్డు కౌన్సిలర్

**పరిగి, మే 03: (ప్రజా జ్యోతి)** పరిగి మున్సిపల్ పరిధిలో ని ఇంద్రనగర్ కాలనీ చెందిన నాగులాపల్లి శేఖర్ కు యాక్సిడెంట్ జరిగి గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకుని వికారాబాద్ లోని ఈషా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాగులాపల్లి శేఖర్ కు చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయంను వార్డు కౌన్సిలర్ అర్చన రవికుమార్ అందించారు.



# బిజెపి ఇంటింటి ప్రచారం: చేవెళ్ల బిజెపి అడ్డ



**యాలాల్ మే 3 ప్రజా జ్యోతి** మండలంలోని గ్రామాల్లో బీజేపీ పార్టీ నాయకులు ఇంటింటికి తీరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ... వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకు ఓటు వేసి ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని కొరారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు తెలియజేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిందని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అదేవిధంగా తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల గురించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్ గానీ, అవాస్ యోజన పథకం కింద ఇళ్ళ నిర్మాణానికి ఇచ్చే నిధులు గానీ, రేషన్ కార్డులు ఉన్న వారికి ఉచిత రేషన్ బియ్యం, ఉచిత మరుగుదొడ్ల నిర్మాణం, అయ్యుష్మన్ భారత్‌ను కరోనా సమయంలో ప్రవేశపెట్టి ఉచిత వ్యాక్సిన్‌ను ఇవ్వడం జరిగిందన్నారు. పలువురు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎంపీపీ బాలేశ్వర గుప్తా ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో శంకర్ రెడ్డి అరుణ్ కుమార్ నర్సింలు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు

# మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్



**నవాబు పేట్ మే 3 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ మే 3 పత్రిక స్వేచ్ఛ దినోత్సవ సందర్భంగా పాత్రికేయులకు అందరికీ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా నిస్వార్థంగా తమ గలముతో... తమకలముతో దేశంలోని ప్రజలను చైతన్య పరచడం కోసం పత్రిక ఎంతో ముఖ్యమైనది అన్నారు. నిజాన్ని ఏ స్వార్థం లేకుండా తమ కలముతో ప్రజల అవసరాలను ప్రభుత్వానికి తెలియపరచడానికి ప్రభుత్వము చేపట్టే కార్యక్రమాలు ప్రజలకు తెలిపేందుకు పాత్రికేయ రంగం చాలా ముఖ్యమైందని కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రపంచ దేశాలలో పత్రికారంగం చాలా కీలకమైన ఘట్టంగా వివరించారు. నిజాన్ని నిర్భయంగా నిస్వార్థంగా తన గలముతో తన కళముతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలి

### – మైనారిటీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**కొడంగల్ మే 3 ప్రజా జ్యోతి న్యూస్** : శుక్రవారం కొడంగల్ పురపాలికలో కొడంగల్ మైనారిటీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంటు ఈ నెల 13న ఓటింగ్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం నమాజు అనంతరం మైనారిటీల పలు మసీదుల దగ్గర మైనారిటీ ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ మన ఓటు అభివృద్ధి కోసమని అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పాలమూరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీచంద్ రెడ్డి కీ ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ , మాజీ సర్పంచ్ ఎస్ఎం గౌసన్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ఉషారాణి , పిఎసిఎస్ చైర్మన్ అటకం శివకుమార్ గుప్తా , టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, మురారి వశిష్ట, రాము, ఆమిద్, నాసిర్ , తదితరులు పాల్గొన్నారు .



# గంజాయి సేవిస్తున్న వ్యక్తులు అరెస్ట్

### – తహశీల్దారు ముందు హాజరు పరిచిన ఎక్సైజ్ పోలీసులు



**వికారాబాద్ ప్రతినిధి, మే 03(ప్రజా జ్యోతి):** గంజాయి సేవించి అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ భాస్కర్ గౌడ్ , అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ట్రాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ఐలు వీరాంజనేయులు, వీణ లతో కలిసి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారం, లాలాగూడ లో ఆకస్మిత తనిఖీలు నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారికి గంజాయి తీసుకునే అలవాటు ఉందని తెలిసిందన్నారు. వారి పేర్లు రాజాసింగ్,ప్రేమ్ సింగ్, నారాయణ సింగ్ లు నేపాల్ నుంచి వచ్చి వాచ్ మెన్, గుర్కలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ ముగ్గురిని వికారాబాద్ మండల మెజిస్ట్రేట్ తహసిల్దార్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి,రవి కిరణ్, హనుమంత్,ట్రైనీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

### ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలలో

# 100శాతం ఉత్తీర్ణత సాధించేలా పని చేయాలి

### – జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎన్ శంకర్



**వికారాబాద్ ప్రతినిధి, మే 03 (ప్రజా జ్యోతి):** ఇంటర్ సప్లీమెంటరీ పరీక్షలలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికా బద్ధంగా పనిచెయ్యాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇంటర్ సప్లీమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి తగు చర్యలను తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వార్షిక పరీక్ష ఫలితాలపైన సమీక్ష నిర్వహించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత పొందని విద్యార్థులపై సంబంధిత ఉపన్యాసకులు నిరంతరం సమీక్ష నిర్వహించాలని అన్నారు. కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ఈ సందర్భంగా సమీక్షించారు. రాబోయే సప్లీమెంటరీ పరీక్షల కోసం ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి పరీక్ష ఫీజు చెల్లించేలా చొరవ చూపాలని ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వికారాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు రాజమోహన్, చెన్నయ్య, నర్సింహా రెడ్డి, కుమార స్వామి, సురేశ్వర స్వామి, మంజుల, నర్సిములు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం సిబ్బంది వినోద్, సలీమా బేగం, ఇందిరమ్మ పాల్గొన్నారు.ఖ

### ఆరు గ్యారెంటీ లేములతో ప్రజల

# మనసులను చూరగొన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### – మాట ఇచ్చామంటే నిలబెట్టుకోవడమే కాంగ్రెస్‌కు తెలుసు

### – జిల్లా కో–ఆప్షన్ అధ్యక్షుడు అక్బర్ బాబా



**యాలాల్ మే 3 ప్రజా జ్యోతి** చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కోఆప్షన్ అధ్యక్షుడు అక్బర్ బాబా యాలాల మండల కేంద్రంలో చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతు గా పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ నెంబర్199లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య, ఉపాధ్యక్షులు మోహిజ్, గోనెగారి శ్రీనివాస్ (చిన్న) లిగ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు మారుతి, యూత్ అధ్యక్షులు అశోక్ నాయి, ఉపాధ్యక్షులు శేఖర్, వార్ల సులేమాన్, మైను, గడ్డం రాములు గౌడ్, గొల్ల యదప్ప, గడ్డం శ్రీనివాస్ గౌడ్, గడ్డంబస్వారాజ్ , జమీల్, జలీల్, మన్సూర్, నబి, దూసవెంకటేశం, రషీద్, లాలు, శ్యామల్, అమిత్, మిట్ట అంబికా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత కాంగ్రెస్ కు ఓటుతో తగిన బుద్ధి చెబుదాం

## – జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, మే 03(ప్రజా జ్యోతి):** 6 గ్యారంటీలని మోసపూరిత హామీలు ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్ కు ఓటుతో తగిన బుద్ధి చెబుదామని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం కోట్ పల్లి మండలం లోని ఎన్నారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ గ్యారెంటీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు పక్కన పెట్టి కాలయాపన చేస్తూ దేవుళ్ళ మీద ఒట్లు వేస్తూ ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు . గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను రుణమాఫీ పై రైతులు నిలదీయాలని తెలిపారు. మోసపూరిత కాంగ్రెస్ కు ఓటుతో తగిన బుద్ధి చెబుదామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అనంతరం కోట్ పల్లి మండలం సీనియర్ నాయకులు సత్యం తండ్రి మరణించారాని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బీరెల్లి గ్రామానికి చెందిన బిఅర్ఎస్ పార్టీ కార్యకర్త నర్సింలు ఇటీవల మ–రణించటంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులని పరామర్శించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకొంటూ, వారి కుటుంబానికి ఆయన ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో కోట్పల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, వైస్ ఎంపిపి నర్సింలు, యూత్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు యాకుబ్, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, సీనియర్ నాయకులు జయానంద్, మాజీ సర్పంచ్ రామ్ ప్రసాద్, నాయకులు బాలేష్ మహబూబ్, హుస్సేన్, మొయినొద్దిన్, వీరేశం, శీను, బాబు నాయక్, రషీద్, అలీ, మజర్, వెంకటేశం, కృష్ణ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, అనిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రఘునందన్ రావు గెలుపు ఖాయం

## – సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేటకు ఇచ్చింది ఏమీ లేదు

## – బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి




**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీకి ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయమని సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అన్ని అబద్ధాలే అని కొట్టిపారేశారు.సిద్దిపేట అభివృద్ధి కేంద్రం ఇచ్చిన నిధులతోనే జరిగిందన్నారు.రేవంత్ రెడ్డి సీఎం స్థాయిని మరిచి మోడీ నీ విమర్శించడం సరికాదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సిద్దిపేటకు రేవంత్ రెడ్డి గాడిద గుడ్డు ఇచ్చాడని ఎద్దేవా చేశారు.జిల్లాలో సుమారు రూ.5 వేల కోట్ల నిధులతో జాతీయ రహదారులు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.సిద్దిపేటకు ఎన్నో ఏండ్ల రైలు కల సాకారం చేసింది మోడీ కాదా..? రేవంత్ రెడ్డి అని నిలదీశారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంది తప్ప రేవంత్ రెడ్డి గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చాలేదన్నారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారని అరోపించారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే నైతికత లేదన్నారు.మోడీ రాజ్యాంగాన్ని మార్చాలి అనుకుంటే ఇప్పటికే మార్చేవారని,రేవంత్ రెడ్డి ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడుతున్నాడని మండిపడ్డారు.బిఆర్ఎస్ ను ప్రజలు పందేండ్ల లలో తిరస్కరిస్తే..రేవంత్ రెడ్డి పది నెలల్లోనే తిరస్కరణకు గురవుతాడన్నారు.ఎన్ని నాటకాలు వాడిన బిజెపి గెలుపును ఎవరు ఆపలేరన్నారు.ప్రజల దీవెనలతో భారీ మెజార్టీతో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుస్తున్నాడని మోహన్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. సమావేశంలో ఉపేందర్ రావ్, కోడూరి నరేష్,నీలం దినేష్, కొత్తపల్లి వేణుగోపాల్, సురేష్ గౌడ్,గోనె మార్కండేయులు, తొడుపునూరి వెంకటేశం, సంతోష్, నవీన్ రెడ్డి, రాజు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ల పోలింగ్ ప్రారంభం





**పరిగి, మే 03: (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా పరిగిలోని ప్రభుత్వ నెంబర్ 2 స్కూల్లో సార్వత్రిక ఎన్నికలలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని పరిగి -54 అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ల పోలింగ్ ఈ నెల 8 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవచ్చని ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ స్టాఫ్ కొరకు ఈ నెల తేదీ 3, 4న, ఎసెన్షియల్ సర్వీస్ విభాగం కొరకు 6 వ తేదిన, పోలిస్ శాఖ సిబ్బంది కొరకు తేది 7, 8 న, వృద్ధులు, దివ్యాంగుల అలాగే పిడ్బ్యూ ఓటర్లకు 5, 6 వ తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వినియోగించుకోవచ్చని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించడం కొరకు 3598 మంది దరఖాస్తు చేశారని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసామని ఎన్నికల అధికారి వాసు చంద్ర తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వృద్ధులు వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసామని, ఓటర్ల ఇంటి వద్దకెళ్లి బ్యాలెట్ స్వీకరిస్తామని తెలిపారు.

# ఎదురుగా వస్తున్న బైక్ డీ..ఒకరు మృతి

## – మరోకరికి తీవ్ర గాయాలు

**జగదేవపూర్: ప్రజాజ్యోతి** ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో ఒకరు దుర్మరణం చెందగా మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని తిగుల్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కందుకూరి వెంకటేశం (45) అనే వ్యక్తి ప్రజ్ఞాపూర్ లో బార్ రెస్టారెంట్లో పని చేస్తున్నారు. కాగా శుక్రవారం తన పెళ్లి రోజు కావడంతో భార్య పిల్లలతో గ్రామంలోనే శివాలయంలో ఉదయం పూజలు చేశారు. అనంతరం 11 గంటల సమయంలో బైక్ పై ప్రజ్ఞాపూర్ వెళ్తున్న క్రమంలో తిగుల్ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్ వేగంగా వెంకటేశం బైక్ ను ఢీకొట్టడంతో దీంతో వెంకటేష్ బైక్ కిందపడి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఎదురుగా వచ్చిన బైకిస్తుకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే తిగుల్ నుంచి గణేష్ పల్లి వైపు వెళ్తున్న మరో వ్యక్తి నర్సింలు రెండు బైకులు తగిలి కింద పడటంతో స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వెంకట్రామిరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు



**జగదేవపూర్, మే ,3(ప్రజాజ్యోతి):** మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని బి ఆర్ ఎస్ జిల్లా యువజన విభాగం కార్యదర్శి ముచ్చపతి బాలయ్య అన్నారు. జగదేవ్పూర్ మండలం మునిగడప గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజలు ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారన్నారు. ఏ ఆడపడుచును మాట్లాడించిన కారు గుర్తుకు ఓటు వేసి వెంకటరామిరెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పేడచేవున పెట్టి ఈ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. కానీ నియోజకవర్గంలోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలను చిత్తుచిత్తుగా ఓడించి వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ గారికి కానుక ఇవ్వాలని నియోజకవర్గంలోని ప్రజలందరూ కంకణబద్ధులైనారన్నారు. తెలంగాణలోని రైతులందరూ కాంగ్రెస్ ప్రభుత్వం మీద కరెంటు కోతలతో మరియు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చక అలాగే రెండు లక్షల రు–ణమాఫీ ని డిసెంబర్ 9న మాఫీ చేస్తానని మాట తప్పిన రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయమన్నారు.

# కాంగ్రెస్ వచ్చింది... కష్టాలు తెచ్చింది



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కుకునూరుపల్లి :** బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కేసీఆర్ పై 48 గంటలు బహిరంగ సమావేశాలు నిర్వహించకుండా నిషేధం విధించేలా చేశారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కరెంటు కష్టాలు, నీళ్ల కష్టాలు మొదలయ్యాయని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నర్ర జైపాల్ రెడ్డి, చిన్న కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ కర్రోల్ల కనకయ్యలు అన్నారు. సిద్ధిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం ఎల్లయిగూడ, పీ టీ వెంకటాపూర్, చిన్న కిష్టాపూర్ గ్రామాల్లో శుక్రవారం సీనియర్ నాయకులు పచ్చుమట్ల లక్ష్మణ్ రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకటరామిరెడ్డి మాజీ కలెక్టర్ కాబట్టి ఆయనకు జిల్లాలో ఉన్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఆయనను గెలిపిస్తే పార్లమెంట్లో మెదక్ ప్రజల గళం వినిపిస్తారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా కెసిఆర్ పేరే వినిపిస్తోందని, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు కోటలు దాటుతున్నాయని, హామీలు మాత్రం ఆచరణలో ఉ ఒడటం లేదని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ కనీసం కూర్చోవడానికి కూడా వీలు లేకుండా ఉందని, రైతు రుణమాఫీ అని చెప్పి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇచ్చింది లేదన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటి సక్రమంగా అమలు కాలేదని కాంగ్రెస్ నాయకులు ఏ మొహాలు పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారో అర్థం కావడంలేదని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీ లకు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్ గౌడ్, కిషన్, మండల నాయకులు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట అభివృదిలో ఎన్నో జాతీయ,

# రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించింది

- వంద రోజులలో గ్యారంటీలు అమలు చేస్తే నేను స్పీకర్ పార్మాట్‌లో రాజీనామా చేస్తా
- సిద్దిపేట జిల్లా ను రద్దు చేసే కుట్ర రేవంత్ రెడ్డి చేస్తున్నాడు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేటప్రతినిధి ప్రజాజ్యోతి:** రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడు అంటే సిద్దిపేట పుణ్యమే అన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మాజి మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట లో చేసిన వ్యాఖ్యలు అసంబద్ద మైనవి.అన్నారు సిద్దిపేట జిల్లా ను రద్దు చేసే కుట్ర రేవంత్ రెడ్డి చేస్తున్నాడని అన్నారు. జిల్లాను తీస్తా అన్న రేవంత్ రెడ్డికి ప్రజలు ఓటు తో సమాధానం చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి ఎప్పుడు నిజాలు మాట్లాడరు అన్నారు.రేవంత్ రెడ్డి సిద్దిపేట అభివృద్ధిని కండ్లు ఉండి చూడలేకపోతున్నాడన్నారు .సిద్దిపేట పేరు లేకుండా అవార్డులు రాలేదన్నారు.సిద్దిపేట కు మెడికల్ కళాశాల, పోలీస్ కమిషనర్ కార్యాలయం, ఐటీ హబ్ , రైతు బజార్ ఎన్నో తెచ్చింది అని, తెలంగాణ తెచ్చిందన్నారు తెలంగాణ లేకుంటే రేవంత్ రెడ్డి చంద్రబాబు మోచేతి నీళ్లు తాగేది అన్నారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15సిద్దిపేట కి వస్తా అనే సవాల్ నీ స్వీకరిస్తున్నానని కానీ నా సవాల్ నీ రేవంత్ రెడ్డి స్వీకరిస్తలేరన్నారు.విలువలతో కూడిన రాజకీయం తనకు అలవాటు అన్నారు వ్యక్తిగా నా కంటే కోట్లాది ప్రజలకు న్యాయం జరగడం కోరుకుంటా అన్నారు. వంద రోజులులో ఆరు గ్యారంటీ లు రెండు లక్షల రుణమాఫి చేస్తే రాజీనామా ఆమోదించుకొని సీఎం రేవంత్ రెడ్డి కి శాలువాతో సన్మానిస్తా అన్నారు రేవంత్ రెడ్డి బాండ్ పెపర్ బౌన్స్ అన్ని అయిందన్నారు. రేవంత్ రెడ్డి రాజీనామా కి సిద్ధమా లేకుంటే కొడంగల్ చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తావా..వంద రోజులు లో గ్యారంటీ లు అమలు చేస్తే నేను స్పీకర్ పార్మాట్ లో రాజీనామా చేస్తా అన్నారు.ఒకరేమో దేవుణ్ణి చూపించి ఓట్లు అడుగుతారు మరొకరేమో దేవుని మీద ఓట్లు పెట్టీ ఓట్లు అడుగుతారు.అని విమర్శించారు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేల్ అయ్యిందన్నారు .రాష్ట్రం దివాలా తీసింది అని లేని అప్పులు చూపెడుతున్నారు.అన్నారు నేడు రాష్ట్ర ఆదాయం పడిపోయింది.అన్నారు కేసీఆర్ హయాంలో 24గంటల కరెంటు ఉంది అన్నారు.కేసీఆర్ బస్ యాత్ర సుపర్ హిట్ కావడంతో కాంగ్రెస్ బీజేపి పార్టీలు నయ నాటకాలు ఆడుతున్నారు.కాంగ్రెస్ బీజేపీ రెండు పార్టీలు బీ ఆర్ ఎస్ లేకుండా చేయాలనీ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారన్నారు .కాంగ్రెస్ అభ్యర్థిబలంగా ఉన్న చోట బీజేపీ డమ్మీ అభ్యర్థిని, బీజేపి అభ్యర్థి బలంగా ఉన్న చోట కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థిని పెట్టాయి.అన్నారు రేవంత్ పాలన 5నెలల్లోనే రివర్స్ గేర్ లో నడుస్తుందన్నారు.రేవంత్ రెడ్డి డిల్లీకి గులాం గిరి చేస్తున్నాడు.అని రిజర్వేషన్లు పోతాయని రేవంత్ రెడ్డి కొత్త నాటకం ఆడుతున్నాడు.అన్నారు ఆర్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని మోడీ అంటున్నారు అది నిజమైతే ఈడి ఎందుకు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెరుగు రాజనర్స్ , మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిప్పారంలో గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారం



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కుకునూరుపల్లి :** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని, 6 గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి కొండపాక మండల వైస్ ఎంపీపీ దేవి రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల భద్రప్ప, తాజా మాజీ సర్పంచ్ లు బచ్చలి మహిపాల్, పుల్లోజు కిరణ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి మాజీ కలెక్టర్ వెంకట్ రామిరెడ్డికి మద్దతుగా వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఘన స్వాగతం పలుకుతున్నారని,మెదక్ గడ్డపై మరోసారి గులాబీ జెండాను ఎగరవేసేందుకు కృషి చేయాలనీ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పారం గ్రామ కమిటీ అధ్యక్షులు కోరే చరణ్, సీనియర్ నాయకులు విరుపాక రమేష్ రెడ్డి, బాల్ నర్సు, కర్ణకర్, లగిషెట్టి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల నిలయం సిద్దిపేట

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** దేశంలోనే గర్వించ దగ్గ సేవలు అందిస్తున్న సంస్థ కేదార్నాథ్ అన్నదాన సేవా సమితి అని అన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుక్రవారం సిద్దిపేట పట్టణం లోని శరబెశ్వర దేవాలయం వద్ద కేదారినాథ్ కు వెళ్లే అన్న దాన సామాగ్రి వాహనం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కేదార్నాథ్ కి వెళ్లే యాత్రికులకు కులమత భేదాలకు అతీతంగా అన్నప్రసాద వితరణ చేస్తున్న సమితి సేవకులు సభ్యులు, అంత సాహసోపేతమైన యాత్రలో అన్నప్రసాదం అందించడం చాల గొప్ప విషయం అన్నారు దక్షిణ భారతదేశం నుండి వెల్లె వారికి మన ఆహారం దొరకక చాలా ఇబ్బంది పడుతూ కేదార్నాథ్ సొన్ ప్రయగ్ చేరుకోగానే తెలుగు అక్షరాలతో కనబడ్డ లంగర్ చూసి ఆనందంతో పొంగిపోయి ఆనంద బాష్పాలతో ఆహారాన్ని స్వీకరిస్తారు అని.మన ప్రాంతం నుండి వెళ్ళే వారికి తెలిసిన వారు తెలియజేసి ఆహారానికి ఇబ్బంది కాకుండా అవకాశాన్ని వినియోగించుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ , జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ ,అధ్యక్షులు చీకోటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి అయిత రత్నాకర్, కోశాధికారి గోపిశెట్టి శరభయ్య, పీఆర్వో మాంకాల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు కాచం కాశీనాథ్, గంజి రాములు, నందిని శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, సభ్యులు చీకోటి చంద్రశేఖర్, జిల్లా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనివాస్, ప్రభాకర్, కే.బుచ్చయ్య, రాజేంద్ర ప్రసాద్, వెంకటేశం, రాజేందర్ పాల్గొన్నారు.

# సజావుగా ఇంటి వద్ద ఓటింగ్



**చిన్నకోడూర్ , మే 3 (ప్రజాజ్యోతి):** వికలాంగులు, 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి వద్ద ఓటింగ్ సజావుగా సాగుతుందని ఎన్నికల పిఓలు శ్రీనివాస్, రామ స్వామీలు తెలిపారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారి, ఆర్డీవో సదానందం ఆదేశాల మే-రకు శుక్రవారం మండల పరిధిలోని రామునిపట్ల 9, ఇబ్రహీం నగర్5, మేడిపల్లి 2, చౌడారం 8,పెద్ద కోడూరు 2, చిన్నకోడూర్21, మైలారం 1,అల్లిపూర్ 3,కిస్టాపూర్1, గ్రామాల్లో ఓటింగ్ జరుగుతుందన్నారు. శుక్రవారం విఠలాపూర్ 6, గంగాపూర్ 9, రామంచ 17, చంద్లపూర్ 7, అనంతసాగర్ 17, చర్లంకి రెడ్డిపల్లి 9, మల్లారం 2,కస్తూరిపల్లి 7, ఓబులాపూర్ 2, గోనపల్లి 2, గ్రామాల్లో ఇంటి వద్ద వృద్ధులు, వికలాంగులకు ఓటు వేయించనున్నట్లు వారు తెలిపారు. 19 గ్రామ పంచాయతీల గాను 130 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోని వారు పోలింగ్ బూత్ లో ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ హరీష్ ఎన్నికల అబ్జర్వర్లు శ్రీనివాస్, శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అతుల్ కుమార్ అంజన్ మరణం సిపిఐకి తీరనిలోటు

- అతుల్ కుమార్ అశాయాల బాటలో పయనిద్దాం
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

**హుస్నాబాద్, మే 03 (ప్రజా జ్యోతి):** దేశానికి అన్నంపెట్టే రైతన్నలను అదుకోవలే తప్ప పాలకులు అరిగోస పెడుతున్నారని తాడిత పిడిత జనంకొసం పాలకుల పనితీరుపై అగ్గిపిడుగై రగిలిన భారత కమ్యునిస్టు పార్టీ జాతీయ



కార్యదర్శి వర్గ సభ్యులు రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా, భారత కమ్యునిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర బాధ్యులుగా పనిచేసిన జననేత అతుల్ కుమార్ అంజన్ అనారోగ్యంతో బాధ పడుతు శుక్రవారం ఉదయం లక్నోలో మరణించారు. పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ లో ఆయన చిత్రా పటానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ సిపిఐ నాయకుల తోకలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులుగా, రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించారని ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ తరపున పేదల పక్షాన నిలబడి పోరుబాటలో నిర్విరామంగా కృషి చేసిన అతుల్ కుమార్ అంజన్ మరణం సిపిఐకి అత్యంత తీరని లోటని అన్నారు. అతుల్ కుమార్ అంజన్ కళలు కన్న పేదల రాజ్యం కోసం నేటి యువత అవినీతి పాలకుల అధికారుల పనితీరుపై పోరాటం సాగించాలని అన్నారు. అప్పుడే అతుల్ కుమార్ అంజన్ ఆశించిన పేదలు రైతు కూలీలకు మేలు జరుగుతుందని అన్నారు. అతుల్ కుమార్ అంజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతానం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్ జాగీర్ సత్యనారాయణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, బొజ్జపూరి రాజు, అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు బిచ్చాల శ్రీనివాస్, పెట్టుగడి గణేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య, సిపిఐ నాయకులు ఇంద్రాసేనరెడ్డి, పిట్టలశ్రీనివాస్, గుగులోతు వీరన్న, చౌటపెల్లి రంగయ్య, గట్టు బాబు, గోర్ల రాజు, గడిపె శివ చైతన్య, ఒద్దిరాల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

– మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న





హుస్నాబాద్, మే 03 (ప్రజా జ్యోతి): కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆదేశాల మే- రకు బిఆర్ఎస్ పార్టీ 2వ వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ అధ్వర్యంలో శుక్రవారం మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య ఇంటి ముందు నుండి కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు గోవింద రవి, కొంకటి నళిని దేవి, వాల సుప్రజ, పెరిక భాగ్యరెడ్డి, బొజ్జ హరీష్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎండి అన్వర్, నాయకులు లక్ష్మణ్ గౌడ్ తోపాటు మొగిలిపాక రాజేష్, కోహెడ రేఖ, ఎర్రవల్లి మమత, రక్షిత, రవళి తదితరులు పాల్గొన్నారు.

## పివిఆర్ ట్రస్టుతో నిరుపేదలకు సహాయం



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : మాజీ కలెక్టర్ వెంకటరామిరెడ్డి సమాజం పట్ల, సిద్దిపేట ప్రాంతం పై పూర్తిగా అవగాహన కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిని గెలిపిస్తే, ఇక్కడి ప్రజల ప్రయోజనాల కోసం కృషి చేస్తారని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాగృతి రాష్ట్ర నాయకులు అనంతుల ప్రశాంత్ లు, పారుపాటి సుప్రీత్ రెడ్డిలు అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం సిరిసినగండ్ల, గిరాయి పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఇప్పటికీ ఇవ్వడం లేదని, ఇలాంటి అబద్ధపు హామీలు ఇస్తున్న వారికీ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేసిన ప్రజలు ఇప్పుడు అనేక బాధలు పడుతున్నారని, కష్టాలను కొని తెచ్చుకున్నట్లు ఉందని ప్రతీ గ్రామంలో ప్రజలు అంటున్నారని తెలిపారు. వెంకట్రాంరెడ్డి గెలిచిన తర్వాత పివిఆర్ ట్రస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు సేవ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క నిరుపేదకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ నియోజక వర్గంలో కల్యాణ మండపం నిర్మిస్తామని, పేదింటి ఆడపిల్లల పెళ్ళిల్లకు కేవలం ఒక్క రూపాయి తీసుకొని కళ్యాణ మండపం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బై రెడ్డి రాధా కిషన్ రెడ్డి, రైతు బంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ రాగల దుర్గయ్య, మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య, సీనియర్ నాయకులు దోమల ఎల్లం, రాముల యాదగిరి, మాజీ ఆత్మ కమిటి డైరెక్టర్ చిరంజీవి, సున్నం భాస్కర్, దొమ్మాట మహిపాల్ రెడ్డి, సిరిసిన గండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు మల్లికార్జున్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పై రాణి రుద్రమ రెడ్డి అసత్య ఆరోపణలు

– చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అక్కు శ్రీనివాస్ ఫిర్యాదు

హుస్నాబాద్, మే 03 (ప్రజా జ్యోతి): రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై అసత్య ఆరోపణలు చేసిన బీజేపీ నాయకురాలు రాణి రుద్రమ రెడ్డి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు అయితే శ్రీధర్ తో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ తోట మహేష్ కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అనంతరం మాట్లాడుతూ మే ఒకటో తేదీన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోగుల రాణి రుద్రమ రెడ్డి కరీంనగర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై ఆసత్య ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఓ ట్రావెల్స్ అధినేత నుండి కోటి 50 లక్షల విలువైన కారును తీసుకున్నాడని, ఎన్టీపీసీ నుండి బూడిద తీసుకెళ్లే లారీలను ఆపి కాంట్రాక్టర్ ను బెదిరించి మొదటగా 2 కోట్లు వసూలు చేసాడని, గ్రానైట్ లీజు పేరుతో క్వారీ యజమానులకు లాభం రాకుండా కుటుంబ సభ్యులకు దోచి పెట్టడాని, కరీంనగర్ పార్లమెంట్ టికెట్ అమ్ముకున్నాడని నిరాధర ఆరోపణలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రతిష్టకు భంగం కలిగించారన్నారు. కార్యకర్తల, అభిమానుల మనస్సు నొప్పించే విధంగా మాట్లాడిన బీజేపీ నాయకురాలు రాణి రుద్రమను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.



## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



హుస్నాబాద్, మే 03 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ మండలం బల్లు నాయక్ తండాకు చెందిన ఇస్లావత్ సుఖ్యా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నిరుపేద కుటుంబమైన వారి కుటుంబానికి శుక్రవారం బిజెపి ఎస్టీ మోర్చా మండలాధ్యక్షుడు రాజన్ నాయక్ 50 కిలోల బియ్యాన్ని అందించారు. నిరుపేద కుటుంబమైన వారి కుటుంబానికి భవిష్యత్తులో మరింత సహాయ సహకారాలు అందించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. మిత్రుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కలిగించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు రాజన్ నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో భూక్య సంపత్ నాయక్, లావుడియ తిరుపతి నాయక్, లావుడియా రాజశేఖర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

– బిఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి విజయం ఖాయం

– బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్యామ్



రాయపోల్ మే 03. ప్రజా జ్యోతి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట రామిరెడ్డి గెలవడం ఖాయమని వీరనగర్ శ్యామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కు బస్సు యాత్రకు వస్తున్న ఆయనను చూడలేకనే కాంగ్రెస్ పార్టీ కుట్రపురిత చర్యలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కుడా దక్కవెమోనని రేవంత్ రెడ్డి గుండెల్లో భయం పుట్టుకుంది. ఈ రొజు కెసిఆర్ ఎక్కడికి వెళ్లిన స్వచ్ఛందంగ ప్రజలు బ్రహ్మరథం పడూతున్నారు. అశెష జనసంద్రంతొ కెసిఆర్ బస్సు యాత్ర కొనసాగుతుంటె ఒర్వలెక అధికార దాహంతో అధికారం ఉంది కదా అని ఇక్కడ చొటె మియ్యా, అక్కడ భడె మియ్యా ఇద్దరు కుట్రలు పన్ని కక్షసాదింపు చెస్తున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలకె కాంగ్రెస్ పార్టీ ఇంత దారుననికి పడిపొవడం మీ దుర్మర్గపు పాలనకు నిదర్శనం. గెలిచిన నాలుగు నెలలకు ఇంత దారునంగ ప్రజలు వ్యతిరెకించడం మంచి పద్దతి కాదు అని, మిరు ఎన్ని మొసపొరిత వాగ్దనాలు చెసిన ఏదేవుని మీద ఒట్టెసినా ప్రజలు నమ్మె పరిస్తితుల్లొ లేరు. ఇప్పటివరకు కనీసం రైతుబందు ఇవ్వకపోగా ఋణ మాపి చేయపోతివి. కాంగ్రెస్, బిజెపి ఎన్ని అబద్దాలడినా ఎన్ని కుట్రలు పన్నినా బిఆర్ఎస్ కు 14 సీట్లు పక్క మెదక్ నుండి వెంకట్రాం రెడ్డి రెండు లక్షల మెజరితొ గెలువడం పక్క అని ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా రామ్ సాగర్ లో సీత రామచంద్రస్వామి రథోత్సవం ఊరేగింపు



రాయపోల్ మే 03. (ప్రజా జ్యోతి)రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి రథ ఊరేగింపు భక్తుల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ రథ ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రథని లాగారు. శ్రీ సీతారాముల రథోత్సవం భక్తుల జయ జయ ధ్వనుల మధ్య గ్రామంలో ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రథోత్సవం సందర్భంగా భక్తులు స్వామి వారికి మంగళహారతులు అందించి ముక్కులు చెల్లించుకున్నారు. రాంసాగర్ గ్రామంలో రథోత్సవంకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. రాంసాగర్ గ్రామంలో శీ సితారామచంద్రస్వామి అధ్యయన బ్రహ్మొత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

అల్లాదుర్గం మే 03 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలో జహీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా మండల పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం ప్రచారం నిర్వహిస్తూ ,సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు జైరాబాద్ ఎంపీ అభ్యర్థి గెలిపిస్తాయని, వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, నారాయణరెడ్డి, రవీందర్, బాలరాజ్, పాపయ్య దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# పతి కోసం సతి మెదక్‌లో ముమ్మర ప్రచారం

– మోడీ మూడవ సారి ప్రధాని కోసం కమలంకు ఓటు వేయాలి

రఘునందన్ రావు సతీమణి మంజుల





**మెదక్ ప్రజాజ్యోతి :** పతి కోసం సతి గడప గడప కు ముమ్మర ప్రచారం నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు సతీమణి మంజుల 11వ వార్డు లో సాయి నగర్ మరియు వెంకట్రావు నగర్ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి కమలం గుర్తుకు ఓటేసి నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రి చేయడానికితన భర్త మెదక్ ఎంపీ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్ రావు ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో వీరితోపాటు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మహిళా మొర్చ జిల్లా అధ్యక్షురాలు బెండే వీణ, సంగీత,ప్రవళిక,కల్కి నాగరాజు, సుంకోజు రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నేడే రఘునందన్ రావు రాక

– శివంపేటలో రోడ్ షోలో పాల్గొననున్న భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి

– కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలి

– భాజపా మండల అధ్యక్షులు పెద్దపులి రవి



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండల కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీ–య జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు మండల కేంద్రంలో రోడ్ షో,కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారని భారతీ–య జనతాపార్టీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి,మండల ప్రధాన ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల తెలియజేశారు. ఈ యొక్క రోడ్ షోలో మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ నుంచి భారతీ–య జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ యొక్క కార్నర్ మీటింగ్ మరియు రోడ్ షోను విజయవంతం చేయగలరని మండలంలోని నాయకులకు మరియు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర,అసెంబ్లీ కన్వీనర్ హనుమంతు,రమణారావు, సీనియర్ నాయకులు కొండల్ రావు,మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్,మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్,వెంకట్ రెడ్డి,బీజేవైఎం నాయకులు బల్కంపేట భాస్కర్,వంజరి శ్యామ్,శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

– మండల అధ్యక్షులు కోడకంచి సుదర్శన్ గౌడ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని శివంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు, శు క్రవారం శివ్వంపేట మండలం లో సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కమిటీలు,గ్రామ కమిటీల అధ్యక్షుల సమావేశము నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీల%శీ%మధు ముదిరాజు ని గెలిపించుకోవడం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించామని తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మి కాంతారావు సీనియర్ నాయకులు బి,శ్రీనివాస్ గౌడ్, నారాయణ, రమేష్, సత్యనారాయ, కందికొండ అశోక, శ్రీనివాస్, రాఘవరెడ్డి, తిరుపతి, ప్రశాంత్, నరసింహ చారి, మహేష, రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు మండలానికి చెందిన అనుబంధ సంఘాల అధ్యక్షులు,పాల్గొన్నారు,

# మహబూబ్ నగర్ ఎంపీగా వంశీచందర్ రెడ్డిని గెలిపిద్దాం

– మండుటెండలు సైతం లెక్కచేయకుండా ఇంటింటి ప్రచారం చేస్తున్న

కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి"

– మండల ఇన్చార్జిగా విస్తృత ప్రచారం





**కొత్తూరు మే 03 (ప్రజా జ్యోతి)** మహబూబ్ నగర్ ఎంపీగా వంశీచందర్ రెడ్డిని గెలిపిద్దాం అని జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కేశంపేట జేజమ్మ (జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి) కోడిచెర్ల తండాలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని వంశీచందర్ రెడ్డి నేను గెలిపించాలని అభ్యర్థించారు. దొరల పార్టీని, మతతత్వ పార్టీని దరిచేరనివ్వొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తోట రాజగోపాల్,మాజీ సర్పంచ్ రాజు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రామ్ నాయక్,గబ్రు చౌహాన్, పలువురు సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం

– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేయండి

– శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల నమ్మకం నిలబెడుతం, అభివృద్ధికి కృషి చేస్తాం

– శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, మే 03 (ప్రజా జ్యోతి) :** ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని, మీలో ఒక్కడిగా అడుగులో అడుగై నడుస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ డివిజన్ షంషీగూడ గ్రామంలో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గెలుపుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించి చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను నిలపాలని,మీ అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్, నాయకులు, మహిళలు, కార్యకర్తలు,య–ువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పంటించుకొని యువకుడు ఆత్మహత్య





**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన ఉప్పలగళ్ళ సురేష్(30)డీజిల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది,ఎస్ఐ మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం,,,,, సురేష్ తండ్రి చనిపోగా తల్లి నరసమ్మ,చెల్లి కలమ్మ ఉన్నారు,ఆటో నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్న సురేష్ 2021 లో తనపై నమోదైన అత్యాచారం కేసులో నిందితుడుగా ఉన్నాడు,ఇతర కారణాలతో జీవితంపై విరక్తి చెంది 7:30 గంటల ప్రాంతంలో ఇంటి సమీపంలోని పొలంలో ఉన్న ఆటోలోంచి డిజిల్ తీసి ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడని తెలిపారు, గ్రామానికి చెందిన ఒకరు చూసి కుటుంబీకులకు సమాచారం ఇవ్వగా వెంటనే వెళ్లి మంటలు ఆర్పారు, అప్పటికే మృతి చెందాడు అని తల్లి నర్సమ్మ ఫిర్యాదు చేసిందని,కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు,

## ఈనెల 7న ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పర్యటన

– సమావేశ స్థలాలను పరిశీలిస్తున్న ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, బండి రమేష్



**కూకట్ పల్లి, మే 03 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఈనెల 7న కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటించే సందర్భంగా సమావేశ స్థలాలను ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం , శేరి సతీష్ రెడ్డి తదితరులు మూసాపేట్ వై జంక్షన్ నుండి గోకుల్ ఫ్లాట్స్ వరకు జరగబోయే సమావేశాలను పరిశీలించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యం

– మహబూబ్ నగర్ ఎంపీగా వంశీచందర్ రెడ్డిని గెలిపిద్దాం
– కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్
– ఇముల నర్వలో ముమ్మరంగా ఇంటింట ప్రచారం





**కొత్తూరు మే 03 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొత్తూరు మండలంలోని ఇముల నర్వ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ముమ్మరంగా ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన అన్నారు. ఏం చేశారో తెలంగాణ ప్రజలను చెప్పి ఓట్లు అడగాలన్నారు. మత రాజకీయాలు బందు చేయాలన్నారు. ప్రజల మనిషిగా ప్రజా నేతగా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరించే నేత వంశీ చందర్ రెడ్డి అని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వంశి చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగం నాయక్,ఎస్బి పల్లి మాజీ కోఆప్షన్ సభ్యులు లింగారం సురేష్ గౌడ్, మైనార్టీ నేత కాజా,కోర్ర రవి,బాసు,శ్రీకాంత్, బాబు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు గడ్డపై మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

– బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత
– ఉదయం ఏడు గంటలకు మున్సిపాలిటీలోని ఎస్బిఐ బ్యాంకు నుండి బిఆర్ఎస్ ప్రచారం

**కొత్తూరు మే 03 (ప్రజా జ్యోతి)** పాలమూరు గడ్డపై మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం అని బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత అన్నారు. నేడు కొత్తూరు మున్సిపాలిటీలోని ఉదయం ఏడు గంటలకు ఎస్బిఐ బ్యాంకు నుండి బిఆర్ఎస్ ప్రచారం ప్రారంభమవుతుందని బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్స్, మండల జడ్పిటిసి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మీడియా సోదరులు,కార్యకర్తలు హాజరుకావాలని ఆమె కోరారు.



# పాలమూరు గడ్డపై బీజేపీ జెండా ఎగరేస్తాం

– బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి
– బీజేపీకి రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు
– మున్సిపాలిటీలో జోరుగా బిజెపి ఇంటింట ప్రచారం



**కొత్తూరు మే 03 (ప్రజా జ్యోతి)** పాలమూరు గడ్డపై బీజేపీ జెండా ఎగరేస్తాం అని బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ మెజార్టీ ఎంపీ స్థానాలను గెలుచుకోవడం ఖాయమని,పాలమూరు ఎంపీగా డీకే అరుణ ను గెలిపించుకొనే భాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను బీజేపీ శ్రేణులు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు సదానందం గౌడ్, యువ నాయకుడు శేఖర్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి శివసేన పూర్తి మద్దతు

– శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, సింకార్ శివాజీ



**అచ్చంపేట మే 3 ప్రజా జ్యోతి** త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీకి శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పూర్తి మద్దతు పలుకుతుందని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ అన్నారు శుక్రవారం అచ్చంపేట పట్టణంలో శివసేన పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంపేట పట్టణంలో శివసేన పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్టీకి శివసేన మద్దతు సంపూర్ణంగా మద్దతు ప్రకటించడం జరిగిందని తెలిపారు. దేశంలో మోడి నాయకత్వం మరొక సారి రావాలని శివసైనికులు బిజెపి పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ గెలుపు కోసం శ్రమించాలనీ సూచించారు. భారత్ దేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ముందుకు వెళ్ళడం మోడి గొప్పతనమనీ అన్నారు. నాగర్ కర్నూల్ అభ్యర్థి భరత్ కు అండగా ప్రజలు నిలబడి మోడి నాయకత్వంను స్వాగతించాలనీ విజప్తి చేసారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి గా పోటి చేస్తున్న భరత్ చదువుకున్న వ్యక్తి ప్రజల సమస్యలను నేరుగా చూసిన నాయకుడు కాబట్టి మోడి ఆశిర్వాదంతో ముందుకు రావడం నాగర్ కర్నూల్ ప్రజలకు గొప్ప అవకాశం గా భావించి ఓట్లు వేసి గెలిపించాలనీ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పది ఏళ్ల పాలనలో అనేక కష్టాలు ప్రజలు పడ్డ విషయం ఎవరు మర్చిపోలెదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు నాగర్ కర్నూల్ పార్లమెంటు లొ విజయం సాధించిన ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలెదనీ విమర్శించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ది చెప్పాల్సిన సందర్భం వచ్చిందనీ పిలుపునిచ్చారు. 500 ఏళ్లుగా నలుగుతూన్న అతిపెద్ద సమస్య రామ మందిరం నిర్మాణం చేసి దేశంలో శాంతిని నెలకొల్పిన గొప్ప నాయకుడు భారత ప్రధాని మోడి అని అన్నారు. దేశంలో ఈ సారి మోడి ప్రభుత్వం వస్తుందనీ అన్నారు. మోడి టీమ్ లొ నాగర్ కర్నూల్ అభ్యర్థి భరత్ ఉండే విధంగా ప్రజలు ఆశిర్వాదించాలనీ విజప్తి చేసారు. శివసేన పార్టీ కార్యకర్తలు భరత్ గెలుపు కోసం నిరంతరం ప్రజలలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ విద్యార్థి సేన అధ్యక్షులు మారుతి, యువసేన జిల్లా అధ్యక్షులు విష్ణు, మరియు ప్రదాన కార్యదర్శి వెంకటేశ్, తరుణ్, అబిలాష్, సాయి, అఖిల్, రాహుల్, అనిల్, సురేష్, వెంకటేశ్, బాను తదితరులు పాల్గొన్నారు.

## యువ జర్నలిస్టు మధుసూదన్ గౌడ్‌ను సన్మానించిన ఎంపీపీ

– పెళ్లిరోజు సందర్భంగా మధుసూదన్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ మధుసూదన్ రెడ్డి



**కొత్తూరు మే 03 (ప్రజా జ్యోతి)** ప్రజా జ్యోతి పత్రిక యువ జర్నలిస్ట్ మధుసూదన్ గౌడ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఎంపీపీ మధుసూదన్ రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..మండలంలో సుపరిచితుడుగా ప్రజా సమస్యలను వెలికి తీసే వాటి పరిష్కారానికి కృషి చేసే జర్నలిస్టు మధుసూదన్ గౌడ్ దంపతులు సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలనీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ పద్మారావు,మాజీ సర్పంచ్ లు బ్యాగరీ సత్తయ్య, కాట్నా రాజు,రవి నాయక్,మాజీ ఉపసర్పంచ్ లు దయానంద్ గుప్తా,దయ్యాల మల్లేష్, నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, సదానంద్, జయేందర్ రెడ్డి, బొకుల రాజు, వెంకటేష్, రవి నాయక్, శ్రీశైలం, శ్రీరాములు, రాములు గౌడ్, దయ్యాల పాండు, సలీం, మధుసూదన్ రెడ్డి, నరేందర్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

## బిబి పాటిల్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

– రాష్ట్ర ఓబిసి మోర్చా పూర్వ అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్



**అందోల్, మే03 (ప్రజాజ్యోతి):** అందోల్ నియోజకవర్గ పరిధిలోని రాయికోడ్ మండలంలోని పలు గ్రామాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జిలు బిజెపి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఓబిసి మోర్చా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బిబి పాటిల్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని మండల పరిధిలోని పోలింగ్ బూత్ కేంద్రాల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు, మండల స్థాయి నాయకులు ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ దేశ ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి పేద ప్రజలకు అందిచిన పథకాలను ఓటర్లకు తెలియజేస్తూ బిజెపికి ఓటు వేసేలా కృషి చెయ్యాలని దిశానిర్దేశం చేసారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్,మండల అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి, బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమలం పువ్వు గుర్తుపై ఓటేద్దాం

– కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని గెలిపించుకుందాం

– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్





**కూకట్ పల్లి, మే 03 (ప్రజా జ్యోతి) :** 5 సంవత్సరాలకు ఒకసారి కనిపించే కోడిగుడ్ల దొంగకు, నిత్యం ప్రజాసేవ చేసే మంచి వ్యక్తి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి పోలికా అని శేరిలింగంపల్లి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు హైదర్ నగర్ డివిజన్ లోని హెచ్ఎంటి కాలనీ రామాలయం టెంపుల్ వద్ద ర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఇంచార్జ రామరాజు, వెలగల శ్రీనివాస్ నవీన్ గౌడ్, ఎం.కె దేవ్, కృష్ణంరాజు, సీతారామరాజు, శేషయ్య , వేణుగోపాల్ యాదవ్, వీరు యాదవ్ సైదమ్మ, చారి ,సునీల్ రెడ్డి మరియు బీజేపీ శ్రేణులతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలలో గెలుస్తుందని జోస్యం చెప్పారు. 5 ఏళ్లకు ఒకసారి కనిపించే కోడిగుడ్ల స్కాం దొంగకు కాంగ్రెస్ పార్టీ టికెట్ సిగ్గుచేటని ఎద్దవా చేశారు. గురువారం జరిగిన సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు చేయలేదని అనడం, హాస్యాస్పదం అని అన్నారు. కొవిడ్ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో హాస్పిటలకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు ఇచ్చి సహాయం చేశారు. ఇంట్లోనే శానిటైజర్ ఎలా తయారు చేసుకోవాలని చెప్పి ప్రజలకు అవగాహన కల్పించారు. ఉద్యోగ ఉపాధి కోల్పోయిన ప్రైవేట్ టీచర్లకు లెక్చరర్లకు నిత్యవసరాలు ఇచ్చి సహాయంగా నిలబడ్డారు. పట్టణ ప్రాంతంలో ఉన్న పేదలకు నిత్యవసరాలు ఇచ్చారని తెలిపారు. చేవెళ్లలో యూత్ బిల్లింగ్ కోవిడ్ హాస్పిటల్ గా మార్చి కోవిడ్ బాధితులకు వైద్య సహాయం ఇలా వారు చేసిన ఎన్నో సేవలు ప్రజలందరికీ తెలుసన్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కమలం పువ్వు గుర్తుపై 2 వ నంబర్ పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్ గెలుపును ఎవరు ఆపలేరు

– రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య



**యాచారం మే 3 (ప్రజా జ్యోతి):** భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కు మద్దతుగా బిజెపి శ్రేణులు నిర్వహిస్తున్న ప్రచారం గ్రామాల్లో జోరుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం మండల బిజెపి అధ్యక్షులు తాంద్ర రవీందర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మొండి గౌరెల్లిలో ప్రచారం నిర్వహించి ఉపాధి హామీ కూలీలకు మజ్జిగను పంపిణీ చేశారు. పాల్గొన్న రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు విరివిగా కొనసాగుతున్నాయని గ్రామాల అభివృద్ధి బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ప్రజలు ఎవరు గుర్తుపట్టే పరిస్థితిలో లేరని కచ్చితంగా పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపును ఎవరు ఆపలేరని నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని ప్రజలు స్పష్టం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల యాదగిరి రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు నక్క శ్రీనివాస్ యాదవ్, మహిళ మోర్చా అధ్యక్షురాలు గుర్రం శైలజా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో ఇంటింటి ప్రచారంలో అందెల కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే03(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి పాత గ్రామంలో లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న జెర్రీ పా టి జైపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందెల కుమార్ యాదవ్ ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందిస్తున్నటువంటి ఆరు గ్యారంటీలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేశారు చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ రంజిత్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో జాంగిర్, గఫార్, పాశం సత్యనారాయణ యాదవ్,కృష్ణ, మహేష్ గౌడ్, అనిల్, గఫార్, ప్రవీణ్, శ్రీనివాస్, శ్యామ్, పవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు యువజన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం చేశారు.చేవెళ్ల పార్లమెంటు డాక్టర్ రంజిత్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి

– చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామంలో హృదయ విదారకమైన ఘటన





**చేవెళ్ల మే 03 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామంలో హృదయ విధారకరమైన ఘటన చోటుచేసుకుంది. వేసవి సెలవులు ఇవ్వడంతో బడి పిల్లలు సొంత గ్రామాలకు చేరారు. కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి సంతోషంగా గడుపుతున్న నేపథ్యంలో మండుటెండలతో ఇంట్లో ఉండలేక స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన ఓ విద్యార్థి ప్రాణం పోయింది. స్నేహితులతో కలిసి వ్యవసాయ ఊట బావిలోకి ఈతకెళ్లిన ఆ విద్యార్థి కన్న తల్లిదండ్రులకు తీరని సోకం మిగిల్చి తిరిగిరాని లోకాలకు వెళ్లారు. వివరాల్లోకి వెళితే చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఎదురే నాని తండ్రి విట్టలయ్య వయసు16 సంవత్సరాలు 10వ తరగతి పూర్తి చేశారు. చావుకు కారణం వ్యవసాయ ఊట బావిలో పూడిక తీయకపోవడం వల్ల నాని బురదలో చిక్కుకొని చనిపోయాడని తెలుస్తుంది.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్

– హస్తంబాట పట్టిన గులాబీ లీడర్లు



**నందిగామ, మే 03(ప్రజాజ్యోతి):** నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ మీద షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన చెందిన తాజా మాజీ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సుజాత చంద్రశేఖర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు కల్వకోలు శేఖర్ గౌడ్, నవపేట్ శ్రీనివాస్ గౌడ్, కేశవులు లతోపాటు సుమారు 10మంది శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. రోజురోజుకు నందిగామ మండలంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ ఖాళీ అయినట్లు కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్, గబ్రు చౌహన్ , నాగరాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కొండ గెలుపే లక్ష్యంగా బిజెపి ప్రచారం



**చేవెళ్ల మే 03(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి బిజెపి నాయకులు చేవెళ్ల, మల్కాపూర్ గ్రామాలలో కమలం పువ్వుకు ఓటేసి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్ తో గెలిపించాలనీ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి బిజెపి పార్టీ కట్టుబడి ఉందని ప్రాంత అభివృద్ధి కొరకు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని దేశంలో మరోసారి మోడీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్లలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మల్కాపూర్ బీజేవైఎం బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలి

– తిమ్మాపూర్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య



**కొత్తూరు మే 03 (ప్రజా జ్యోతి)** మహబూబ్నగర్ పార్లమెంట్ ఎంపీగా డీకే అరుణను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ లో పార్లమెంట్ కో కన్వీనర్ అమడాపురం నరసింహాగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అందే బాబయ్య మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ మోడీ ఏ మరోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. డీకే అరుణ ఎంపీగా తెలిస్తే మన ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నాను .కమలం పువ్వు గుర్తుకు ఓటేసి డీకే అరుణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

**అరుణమ్మ గెలుపును ఎవరు ఆపలేరు అమడపురం నరసింహ గౌడ్**

డీకే అరుణ గెలుపు ఖరారు అయిందని ఆమె గెలుపును ఎవరు ఆపలేరని మహబూబ్నగర్ పార్లమెంట్ కోకన్వీనర్ అమడాపురం నరసింహ గౌడ్ అన్నారు. షాద్నగర్ నియోజకవర్గం లో భారీ మెజారిటీ తెచ్చేందుకు శ్రమిస్తున్నామని ఆయన వివరించారు.

# ప్రజల గొంతు వినిపించే నాయకుడు క్యామ మల్లేష్

– మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చీరాల రమేష్

– బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా గ్రామాల్లో ముమ్మర ప్రచారం

– కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి



**ఇబ్రహీంపట్నం, మే 3 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ కు మద్దతుగా మంచాల మండలంలోని చిత్తాపూర్ తిప్పాయిగూడలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గడపగడపకు తిరిగి గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన విధానాన్ని ప్రజలకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్, ఎంపీపీ నర్మదా ఇతర నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలని వాటిని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో అవగాహన లేని పాలన నడిపిస్తున్న కాంగ్రెస్ ను ప్రజలు బొంద పెట్టనున్నారన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి నిలదీసే శక్తి ఒక్క కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై ప్రజల గొంతు వినిపించే బలహీన వర్గాల నాయకుడు క్యామ మల్లేష్ అని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి బహదూర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ బస్సు పుల్లారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మధు సికిందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా ఎంపీటీసీ సుకన్య శేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ ఎస్ విజయానికి కష్టించి పని చేయాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మే 3, (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ విజయానికి నాయకులు, కార్యకర్తలు బాగా కష్టించి పని చేయాలని మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి కోరారు. శుక్రవా రం ఆయన నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హజరై నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు అందరూ ఈ కొద్ది రోజులు అహోరా త్రులు శ్రమించాలని, ఇంటి ఇంటికి వెళ్ళి, ప్రజ లను చైతన్య వంతులను చేసి, వారు కారు గుర్తుకు ఓటు వేసేలా కృషి చేయా లని కోరారు. కేసిఆర్ అడుగు జాడల్లో నడుస్తూ బీఆర్ఎస్ బలోపేతానికి అంకిత భావంతో కార్య కర్తలు పని చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలి పించుకుని కేసీఆర్ కు కానుక ఇద్దామన్నారు. మల్కాజ్గిరి, బొల్లారం రైల్వే చక్రబంధం సమస్య ల నుండి ప్రజలు విముక్తి పొందాలంటే బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. మీలో ఒకడిగా ఉంటూ, మీ సమస్యలపై పోరాడుతూ మల్కాజ్గిరిని మరింత అభివృద్ధి చేస్తా నని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి మాజీ చైర్మన్, మల్కాజి గిరి నియోజక వర్గం ఎన్ని కల ఇన్చార్జి నందికంటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, రావుల అంజయ్య, కరం చంద్, జీ.కె.హనుమంత రావు, మధుసూదన్ రెడ్డి, రమేష్, విక్రమ్, వసంత్, నవీన్, బాలరాజ్, దీన్ దయాల్, శంకర్రావు, రాజు, అర్జున్, గబ్రియల్, శోభ, రమ, ఉమ, ప్రమీల, రుబీనా, పద్మ, జయమ్మ, భవిత, నవనీత, రేణుక, దీపిక తదితరులు పాల్గొ న్నారు.

# బీజేఆర్ నగర్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**మల్కాజిగిరి, మే 3, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోరి.సత్యమూర్తి ఆధ్వ ర్యంలో 139 డివిజన్ పరిధిలోని బిజిఆర్ నగర్ మసీదు వద్ద ముస్లిం సోదరులను కలిసి కర పత్రాలను పంపిణీ చేశా రు. చేతి గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరిలో కాంగ్రెస్ ను భారీ మెజా రిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సంద ర్భంగా సీనియర్ నాయ కులు సత్యమూర్తి మాట్లా డుతూ..కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ లౌకిక సిద్ధాం తానికి కట్టుబడి ఉంటుం దన్నారు. మైనార్టీలకి అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మల్కాజి గిరి పార్లమెంట్ నియోజ కవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మజీద్ అలీ, మహ్మద్ ఫస్యుద్దీన్, మోయిన్, సలీం, లఖాన్, బ్రహ్మయ్య, శ్యామ్ రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# మసీదుల చెంత.. కాంగ్రెస్ నేతల ప్రచారం

– 'సునీత అక్క' ను గెలిపించాలి : పోతుల వినోద్ యాదవ్



**మౌలాలి, మే 3, (ప్రజాజ్యోతి) :** ఎన్నికల ప్రచారానికి పట్టుమని వారం రోజులు కూడా గడువు లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముస్లింల మద్దతు కోసం 'మసీదు' ల బాట పట్టారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఇన్ ఛార్జ్ ఎంజీ కే నయూమ్ ఖాన్ పర్యవేక్షణలో మౌలాలి, ఆనంద్ బాగ్ డివిజన్ లలోని మసీదుల వద్దఎన్నికల ప్రచారం చేశారు.కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్,ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్ ఆధ్వర్యంలో మౌలాలి కమాన్ బస్తీ,అదే విధంగా మౌలాలి బ్రిడ్జి సమీపంలోని మసీదు వద్ద కాంగ్రెస్ నాయకులు ముస్లింలు ను కలిసి, కరపత్రాలను పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోకాంగ్రెస్ ప్రభుత్వం తెలం గాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షే మ పథకాలపై మైనారిటీల కు అవగాహన కల్పించా రు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తు కు ఓటు వేసి,కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ వెంకటేష్ (వెంకూ),కాంగ్రెస్ నాయకులు హమీద్, బషీర్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో 'నరేంద్రుడు' మల్కాజ్గిరిలో 'రాజేంద్రుడు' రాక ఖాయం : మేకల మోహన్ యాదవ్



**మౌలాలి, మే 3, (ప్రజాజ్యోతి):** ఈ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బీజేపీ పవనాలు బలంగా వీస్తున్నాయని ఢిల్లీలో 'నరేంద్రుడు' మల్కాజ్గిరి లో 'రాజేంద్రుడు' గెలుపు ఖాయమని బీజేపీ మౌలాలి సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని పిల్లి నర సింగరావు కాలనీలో ఇంటింటికి బిజేపీ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు ఖాయమై పోయిం దని, భారీ మెజారిటీ కోసమే 'కమలదళం' ప్రచారం చేస్తుందన్నారు. ఢిల్లీలో మోడీ హ్యాట్రిక్ పాలన గ్యారెంటీ.., మల్కాజ్గిరి లో ఈటెల రాజేందర్ గెలుపు గ్యారంటీ.. అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను ఆయ న ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పురుషోత్తం, వేణు, శ్రావణ్, ధనరాజ్, మేకల దీప్తి, స్వరూప, ప్రవళిక, అర్చన, ధనరాజ్ యాదవ్, మధు, హర్షిత్, గణేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

– వీకే మహేష్, బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు

**మౌలాలి, మే 3,(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు వీకే మహేష్ కోరారు. శుక్రవారం వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వాజ్ పేయినగర్ లో నిర్వహిం చిన ఇంటి ఇంటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయ కులు ఉడుత నవీన్, భాగ్యలక్ష్మి, సుశీల, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి గడువు దగ్గర పడుతుం డటంతో మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆదేశాల మేరకు డివిజన్ లో బిజెపి నాయకులు, కార్యకర్తలు పలు బృందాలుగా విడి పోయి వివిధ కాలనీలలో ఎన్నికల ప్రచారాన్ని వేగ వంతం చేశారు. ఒక వైపు డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ వెంకటేశ్వర కాలనీలో, మరొక వైపు సంతోష్



మాత కాలనీలో సీనియర్ నేత పూలపల్లి జగదీష్ యాదవ్ , ఇంకొక వైపు ఆఫీసర్స్ కాలనీలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగం లింగారావు, పిబి సూర్యనగర్ లో మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అని పెద్ది సాయిబాబు,ఎం జె కాలనీలో ప్రసాద్ చౌదరి, ఇంటి ఇంటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారంతపు సంతలో మల్కాజిగిరి సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్, వగ్గు మురళి, కిరణ్ తదితరులు ఎన్ని కల ప్రచారం నిర్వహిం చారు. దేశంలో మరో సారి నరేంద్ర మోడీ నాయకత్వం బీజేపీ సర్కారు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం భద్రంగా ఉండాలంటే కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండాలని, మల్కాజ్గిరి అభివృద్ధి చెందాలంటే ఈటెల రాజేందర్ గెలవాలన్నారు.